

RNI NO.TGTEL/25/A5224

జోర్దార్

JORDAR TELUGU DAILY ధి తెలుగు దినపత్రిక

అవినీతి అంతం - మా పంతం




కరీంనగర్ సంపుటి : 01 సంచిక : 282 శుక్రవారం, అక్టోబర్ 30 2026 , పేజీలు - 8 వెల : 2/- epaper.jordar.com

పౌర సరఫరాల శాఖలో మరో భారీ కుంభకోణం..

దొడ్డు బియ్యం రీసైక్లింగ్ దందా బట్టబయలు!

- మనుషులు తినేందుకు పనికిరాని బియ్యాన్ని రూ. 2,170 కే కొని డబుల్ రేటుకు ప్రభుత్వానికే విక్రయం
- ఉమ్మడి డమ్మడి మూడు జిల్లాల టెండర్ దక్కించుకున్న మిల్లర్ అక్రమాలు
- ఉన్నతాధికారుల అండదండలతో నే ఈ అక్రమ బియ్యం దంద
- ఈ-వే బిల్లులు, లారీ నంబర్లు, గమ్యస్థానాల సమాచారం సేకరిస్తే అసలు విషయాలు బహిర్గతం
- సిఐడి విచారణ జరిపితే వెలుగులోకి రానున్న పూర్తి అక్రమాలు
- ఎఫ్‌సీఐకి దొడ్డు బియ్యం రూపంలో కట్టబెట్టేలా భారీ మోసానికి తెర
- కేంద్ర మంత్రిత్వ శాఖకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్న మిల్లర్లు



(హైదరాబాద్ /కరీంనగర్ జోర్దార్ ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్రంలో పౌర సరఫరాల కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరిగిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం తర్వాత, గోదాములలో మిగిలిపోయిన భారీ నిల్వల దొడ్డు బియ్యం విక్రయం పెద్ద ఎత్తున అక్రమాలకు దారితీసింది. గోదాముల్లో మిగిలిన ఈ దొడ్డు బియ్యాన్ని కార్పొరేషన్ వేలం ద్వారా విక్రయించగా, ఒక రైస్ మిల్లర్ ఉమ్మడి మూడు జిల్లాలకు సంబంధించిన టెండర్‌ను దక్కించుకోవడం జరిగింది. ఈ టెండర్ దక్కించుకున్న మిల్లర్ భారీ స్థాయిలో రీసైక్లింగ్ దందా నడుపుతున్నట్లు మిల్లర్ల వర్గాల ద్వారా బయటపడింది.

మనుషులు తినలేని బియ్యం.. డబుల్ రేటుకు ప్రభుత్వానికే అమ్మకం!

ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేలంలో మిగిలిపోయిన ఈ దొడ్డు బియ్యం నాణ్యత కోల్పోవడంతో ఇవి మానవాళి వినియోగానికి (మనుషులు తినడానికి) ఎంతమాత్రం పనికిరావు. కేవలం లిక్కర్ తయారీ, పశువుల దాణా లేదా ఇతర పారిశ్రామిక అవసరాల కోసం మాత్రమే వీటిని వినియోగించాల్సి ఉంది. అందుకే ఈ టెండర్లలో క్వింటాల్ బియ్యాన్ని కేవలం రూ. 2,170 క్వింటలకుచొప్పున టెండర్‌దారులు దక్కించుకున్నారు. అయితే, ఇలా తక్కువ ధరకు పొందిన బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి, పాలిష్ పట్టి మళ్లీ రెట్టింపు ధరలకు ప్రభుత్వానికే అమ్మి భారీగా లాభ పడేందుకు సదరు టెండర్ దారుడు సిద్ధపడటం గమనార్హం.

అధికారుల అండదండలతో నే రీపాలిషింగ్ దందా..

నిబంధనల ప్రకారం టెండర్ ద్వారా దక్కిన బియ్యాన్ని, కరీంనగర్ జిల్లాలో ఉన్నతాధికారుల అనుమతులు లేకుండానే జిల్లా డీఎం, డీఎస్‌వోల అనధికారిక అండదండలతో రీపాలిషింగ్ చేసేందుకు ప్రయత్నాలు జరిగాయి. అయితే, దీనిపై కొందరు ఫిర్యాదు చేయడంతో స్థానికంగా ఈ తతంగానికి పౌర సరఫరా అధికారులు కొంతమేర అడ్డుకట్ట వేసినట్లు తెలిసింది.

అయినప్పటికీ, రాష్ట్ర కార్పొరేషన్‌లోని ఓ ముగ్గురు కీలక ఉన్నత అధికారుల అక్రమ ప్రమేయం, అండదండలతో ఈ దందా ఆగలేదని ఆరోపణలు వస్తున్నాయి. ఈ బియ్యాన్ని నేరుగా రాష్ట్ర సరిహద్దులు దాటించి, పొరుగు ప్రాంతాల్లోని కొన్ని మిల్లర్ల గోదాములలో నిల్వ చేసి, మళ్లీ రీపాలిషింగ్ చేయిస్తున్నట్లు సమాచారం. ఆ తర్వాత తిరిగి తెలంగాణలోని కొన్ని మిల్లర్ల ద్వారా ఈ బియ్యాన్ని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు దొడ్డు బియ్యం కింద ఇచ్చినట్లు ఇంక కట్టబెట్టే కుట్ర జరుగుతున్నట్లు తెలుస్తోంది.

ఈ-వే బిల్లుల వేట సాగితేనే నిజాలు బట్టబయలు!

ఈ భారీ రీసైక్లింగ్ కుంభకోణంలో అసలు సూత్రధారులు, పాత్రధారుల జాతకం బయటపడాలంటే రవాణా వివరాలపై పూర్తి స్థాయిలో పరిశీలన జరగాల్సి ఉంది. టెండర్ ద్వారా బియ్యం గోదాముల నుండి తీసుకువెళ్లే సమయంలో జారీ చేసిన ఈ-వే బిల్లు ఆధారంగా సమగ్ర విచారణ చేపట్టాలి.

ఏ గోదాం నుండి బియ్యం ఎక్కడికి తరలించారు?

ఏ నంబరు గల లారీలు/వాహనాల్లో స్టాక్ లోడ్ చేశారు?

లారీల్లో తీసుకెళ్లిన బియ్యం నిల్వల వివరాలు, వాటి తుది గమ్యస్థానం ఎక్కడి వరకు ఉంది?సదరు రైస్ మిల్లర్ పర్చేస్ చేసిన బియ్యాన్ని తిరిగి ఎక్కడికి సప్లై చేశారు? ఎక్కడి నుండి ఎక్కడికి ఈ రవాణా సాగింది?ఈ తరహా ఈ-వే బిల్లుల డేటా, వెహికల్ ట్రాకింగ్ మరియు రవాణా సమాచారాన్ని అధికారులు గనుక క్షుణ్ణంగా సేకరిస్తే, బియ్యం సరిహద్దులు దాటింది మొదలు రీపాలిషింగ్ జరిగి తిరిగి ఎఫ్‌సీఐ గోదాములకు చేరిన దాకా ప్రతీ లింకు స్పష్టంగా బయటపడుతుంది.

ఎఫ్‌సీఐకి కన్నం.. సిఐడి విచారణకు డిమాండ్!

ఈ భారీ టెండర్‌ను దక్కించుకున్న రైస్ మిల్లర్ నాలుగు మిల్లులతో పాటు ఆయన అనుచరులకు సంబంధించిన మిల్లర్లలో నిల్వ ఉన్న బియ్యంపై ఎఫ్‌సీఐ అధికారులు తక్షణమే శాంపిల్స్ సేకరించి విచారణ జరపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రజాధనాన్ని, ప్రభుత్వ లక్ష్యాలను దెబ్బతీసేలా సాగుతున్న ఈ బియ్యం రీసైక్లింగ్ మోసంపై కేంద్ర ప్రభుత్వంలోని సంబంధిత మంత్రిత్వ శాఖకు ఫిర్యాదు చేసేందుకు రైస్ మిల్లర్లు సన్నద్ధమవుతున్నారు.

పౌర సరఫరాల కార్పొరేషన్‌లో తిష్టవేసి చక్రం తిప్పుతున్న ఆ ముగ్గురు అవినీతి అధికారుల సహకారంతోనే ఈ తతంగం నడుస్తోందని మిల్లర్లు తీవ్ర ఆరోపనలు వ్యక్తం చేస్తున్నారు. రోజురోజుకూ ఇలాంటి అక్రమాలు పెరుగుతున్నాయని, కేసులు పెడుతున్నా నామమాత్రపు చర్యలు సరిపోవని వారు వాపోతున్నారు. సాధారణ విచారణలతో ఈ నెట్‌వర్క్‌ను ఛేదించడం సాధ్యం కాదని, వెంటనే ఈ కేసును సీఐడీ విచారణకు అప్పగించాలని డిమాండ్ చేస్తున్నారు. సీఐడీ గనుక రవాణా రికార్డులు, ఈ-వే బిల్లులు, అధికారుల పాత్రపై లోతుగా విచారణ జరిపితే ఈ భారీ కుంభకోణంలో కొండను తవ్వి ఎలుకను పట్టడం కాకుండా, అసలు తిమింగలాలు బయటకు రావడం ఖాయం.

కఠిన చర్యలు తీసుకుంటేనే అడ్డుకట్ట..

ఇలాంటి బరితెగింపు చర్యలకు పూర్తిగా చెక్ పెట్టాలంటే కేవలం క్షేత్రస్థాయి సిబ్బందిపై కాకుండా, ఈ అక్రమాలకు అండగా నిలుస్తున్న సదరు ఉన్నతాధికారులపై కేసులు నమోదు చేసి, అరెస్టు చేసి చిత్తశుద్ధితో కఠిన చర్యలు తీసుకోవాలని మిల్లర్లు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే ప్రభుత్వ ఖజానాకు, ఎఫ్‌సీఐ నిల్వలకు భారీ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

ఎస్సీ, ఎస్టీల సమగ్ర అభివృద్ధికి

ప్రత్యేక కార్యాచరణ:



హైదరాబాద్, అక్టోబరు 29 : ఎస్సీ, ఎస్టీల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని తెలంగాణ ఉప ముఖ్యమం త్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల వినియోగంపై (ం) రాష్ట్ర సచివాలయంలో భట్టి విక్రమార్క ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో కీలక అంశాలపై చర్చించారు. ఈ సమీక్షలో ఎస్సీ, ఎస్టీల సమగ్ర అభివృద్ధిపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

నేను అప్పుడు అలా

మాట్లాడాల్సింది కాదు

- కేటీఆర్‌కు సారీ చెప్పిన కొండా సురేఖ
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు క్షమాపణ చెప్పిన కొండా సురేఖ
- గతంలో చేసిన వ్యక్తిగత వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటన
- రేవంత్ రెడ్డి క్యాబినెట్ నుంచి తొలగించిన తర్వాత ఈ పరిణామం



హైదరాబాద్ విద్యాశాఖలో బోగస్ బిల్లుల కలకలం!

వస్తువుల కొనుగోళ్లు లేకుండానే నిధుల డ్రా? పాఠశాలల గ్రాంట్ల వినియోగంపై తీవ్ర ఆరోపణలు

32 పాఠశాలలకు ఒకే సంస్థ నుంచి బిల్లుల జారీపై అనుమానాలు..

ఏసీబీ విచారణకు సామాజికవేత్త రమ్యకృష్ణ ఫిర్యాదు

హైదరాబాద్, జోర్దార్ ప్రతినిధి:

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, నిర్వహణ కోసం కేటాయిస్తున్న నిధుల వినియోగంపై హైదరాబాద్ జిల్లా విద్యాశాఖలో పలు ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. వాస్తవంగా వస్తువులు కొనుగోలు చేయకుండానే బిల్లులు సమర్పించి ప్రభుత్వ నిధులను డ్రా చేస్తున్నారనే ఆరోపణలు చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా బండ్లగూడ మండల పరిధిలోని కొన్ని పాఠశాలలకు సంబంధించిన కొనుగోళ్లు, బిల్లుల వ్యవహారంపై అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో సమగ్ర విచారణ జరిపించాలనే డిమాండ్ పెరుగుతోంది.

కొనుగోళ్లు చేయకుండానే బిల్లులు సమర్పించారా?

ప్రభుత్వ పాఠశాలలకు విడుదల చేసే గ్రాంట్లను నిబంధనల ప్రకారం స్టేషనరీ, పారిశుద్ధ్య సామగ్రి, ఎలక్ట్రానిక్ వస్తువులు, ఇతర పాఠశాల అవసరాల కోసం వినియోగించాల్సి ఉంటుంది. ఇందుకు సంబంధించిన కొనుగోలు బిల్లులు, చెల్లింపుల వివరాలు, వస్తువుల సరఫరా రికార్డులను నిర్వహించడం తప్పనిసరి.అయితే, కొన్ని పాఠశాలల్లో వాస్తవ కొనుగోళ్లకు సంబంధించి సందేహాలు ఉన్నప్పటికీ బిల్లులు సమర్పించి నిధులు పొందినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ ఆరోపణలు నిజమని తేలితే ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లడమే కాకుండా, విద్యార్థుల అవసరాల కోసం కేటాయించిన నిధులు దుర్వినియోగమైనట్లవుతుంది. అయితే ఈ అంశంపై అధికారిక రికార్డుల పరిశీలనతోనే వాస్తవాలు నిర్ధారణ కావాల్సి ఉంది.



ఒకే సంస్థ నుంచి పలు పాఠశాలలకు బిల్లులు?

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఇంజాపూర్‌లో ఉన్న బాలాజీ ఎంటర్‌ప్రైజెస్ పేరుతో స్టేషనరీ, పారిశుద్ధ్య సామగ్రి, ఎలక్ట్రానిక్ వస్తువులకు సంబంధించి పలు మండలాల్లోని పాఠశాలలకు బిల్లులు జారీ అయినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. లాల్‌దర్వాజా ప్రాంతానికి చెందిన ఓ ఉపాధ్యాయుడికి ఈ ప్రైవేటు సంస్థతో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలు కూడా ప్రచారంలో ఉన్నాయి. వీటిని సంబంధిత రికార్డుల ఆధారంగా నిర్ధారించాల్సి ఉంది.మొత్తం 32 పాఠశాలలకు సంబంధించిన బిల్లుల వ్యవహారంలో ఒకే సంస్థకు ప్రాధాన్యం ఇచ్చారా? కొనుగోళ్ల ప్రక్రియ నిబంధనల ప్రకారం జరిగిందా? సరఫరా చేసినట్లు పేర్కొన్న వస్తువులు వాస్తవంగా పాఠశాలలకు చేరాయా? అనే అంశాలపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంలో ఓ మండల ఉపాధ్యాయుడు గా వ్యవహరించారనే ఆరోపణలపైనా విచారణ జరగాల్సి ఉంది.

అక్రమాలు తేలితే చర్యలు: ఎంఈఓ

ఈ వ్యవహారంపై మండల విద్యాధికారి విశ్వనాథ్ గుప్తాను వివరణ కోరగా, వస్తువులు కొనుగోలు చేయకుండానే బిల్లులు సమర్పించి నిధులు పొందినట్లు విచారణలో తేలితే, డీడీఓ అధికారాలు కలిగిన సంబంధిత ప్రధానోపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు సమాచారం. బిల్లుల వ్యవహారంతో తనకు సంబంధం లేదని ఆయన స్పష్టం చేసినట్లు తెలిసింది.

సీఎం, విద్యాశాఖ కార్యదర్శికి ఫిర్యాదు

హైదరాబాద్ జిల్లాలోని అన్ని మండలాల్లో ప్రభుత్వ పాఠశాలలకు విడుదలైన గ్రాంట్లు, కొనుగోలు బిల్లులు, నిధుల వినియోగంపై సమగ్ర విచారణ జరిపించాలని సామాజికవేత్త రమ్యకృష్ణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణాకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఈ వ్యవహారాన్ని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) లేదా విజిలెన్స్ విభాగం ద్వారా విచారించి, అక్రమాలు జరిగినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆమె కోరినట్లు తెలిసింది.

రికార్డుల పరిశీలనతోనే వాస్తవాలు వెలుగులోకి

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం కేటాయించే ప్రతి రూపాయి విద్యార్థుల ప్రయోజనాలకే వినియోగించబడాలి. ఈ నేపథ్యంలో సంబంధిత పాఠశాలల కొనుగోలు రిజిస్టర్లు, అసలు బిల్లులు, చెల్లింపుల వివరాలు, స్టాక్ రిజిస్టర్లు, వస్తువుల సరఫరా ఆధారాలను అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉంది. అవసరమైతే క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, బిల్లుల్లో పేర్కొన్న వస్తువులు పాఠశాలల్లో ఉన్నాయా లేదా అన్నది నిర్ధారించాలి. ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ జరిపి, నిధుల దుర్వినియోగం జరిగినట్లు ఆధారాలతో నిర్ధారణ అయితే సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని విద్యావర్గాలు, ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల నిధుల వినియోగంలో పారదర్శకతను నిర్ధారించాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారులపై ఉంది.

హైదరాబాద్:

తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకురాలు కొండా సురేఖ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు క్షమాపణ చెప్పారు. గతంలో ఆయనపై చేసిన వ్యక్తిగత, నిరాధారమైన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. ఈ పరిణామంతో ఆమె తిరిగి బీఆర్ఎస్‌లో చేరతారనే ఊహాగానాలు జోరందుకున్నాయి .అప్పట్లో ప్రతిపక్షంపై చేసిన రాజకీయ విమర్శల్లో భాగంగానే ఆ వ్యాఖ్యలు చేశానని, కేటీఆర్‌ను గానీ, ఆయన కుటుంబ సభ్యులను గానీ ఉద్దేశపూర్వకంగా కించపరిచే ఉద్దేశం తనకు లేదని సురేఖ తన పోస్టులో స్పష్టం చేశారు. ఆ వ్యాఖ్యలను పూర్తిగా ఉపసంహరించుకుంటున్నట్లు ఆమె పేర్కొన్నారు.ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన క్యాబినెట్ నుంచి కొండా సురేఖను తొలగించిన కొన్ని రోజులకే ఈ పరిణామం జరగడం గమనార్హం. సరైన వివరణ ఇవ్వకుండా తనను మంత్రి పదవి నుంచి తొలగించడంపై ఆమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బీసీ మహిళను కావడం వల్లే తనను తప్పించారా అని కూడా ప్రశ్నించారు.ఈ నేపథ్యంలో కొండా సురేఖ, ఆమె భర్త మురళి కాంగ్రెస్‌ను వీడి తిరిగి సొంత గూటికి (బీఆర్ఎస్) చేరవచ్చని రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. కేటీఆర్‌తో ఉన్న పాత విభేదాలను పరిష్కరించుకుని, పార్టీలో చేరేందుకు మార్గం సుగమం చేసుకోవడంలో భాగంగానే ఈ క్షమాపణ చెప్పారని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, ఈ పరిణామంపై బీఆర్ఎస్ నాయకత్వం నుంచి ఇంకా ఎలాంటి స్పందన రాలేదు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్ JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

సంపాదకీయం



పత్రికా స్వేచ్ఛపై గొడ్డలిపెట్టు

పత్రికా స్వేచ్ఛకు, పరిశోధనాత్మక జర్నలిజానికి తీవ్ర ముప్పు వాటిల్లే డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ (డిపిడిపి యాక్ట్)ను ప్రభుత్వం తీసుకు వచ్చింది. దీనిపై దేశవ్యాప్తంగా మీడియా సంస్థలు, ఎడిటర్స్ గిల్డ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ కొత్త చట్టం లోని కొన్ని నిబంధనలువల్ల వార్తా సంస్థల న్యూస్‌రూమ్‌ల కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోయే ప్రమాదం ఉందని సుప్రీం కోర్టుకు మంగళవారం విన్నవించాయి. దీంతో సుప్రీంకోర్టు తక్షణం స్పందించి ప్రతివాదులకు నవంబర్ 17లోగా సమాధానం ఇవ్వాలని ఆదేశిస్తూ నోటీసులు జారీ చేసింది. ఈ కొత్త చట్టం ప్రకారం ఎవరైనా అవినీతిపరులు, అక్రమార్కులని అనుమానం వస్తే వారి వ్యక్తిగత వివరాలు సేకరించి పరిశోధించడానికి ముందుగా వారి అనుమతి తప్పనిసరి. బ్రిటన్, ఐరోపా వంటి ప్రజాస్వామ్య దేశాల్లోనైతే ఈ విషయంలో జర్నలిస్టులకు పూర్తి స్వేచ్ఛ కల్పిస్తున్నారు.అలాగే ఈ కొత్త చట్టంద్వారా సమాచార హక్కు చట్టాన్ని బలహీనం చేశారు. చట్టం లోని సెక్షన్ 44(3) ద్వారా 2005 నాటి సమాచార హక్కు చట్టాన్ని సవరించారు. దీని ప్రకారం ప్రజా ప్రయోజనాలతో సంబంధం లేకుండా ఏ ప్రభుత్వ అధికారికి సంబంధించిన వ్యక్తిగత సమాచారాన్ని 'ఆర్‌టిఐ' ద్వారా ఇవ్వడానికి వీల్లేదు. ఇంతేకాదు సమాచార వనరుల గోప్యతకు కూడా ఈ చట్టం భంగం కలిగిస్తుంది. జర్నలిస్టులకు రహస్యంగా వాస్తవాలు చెప్పే వ్యక్తుల వివరాలను అందించాలని ప్రభుత్వం కోరితే ఆ సమాచారాన్ని మీడియా సంస్థలు అందించవలసి ఉంటుంది. చట్టం లోని సెక్షన్ 36 ప్రకారం డేటాను సేకరించే విస్తృత అధికారం ప్రభుత్వానికి సంక్రమించింది.ఈ నిబంధనలను ఉల్లంఘించి ఎవరిదైనా వ్యక్తిగత డేటాను అనుమతి లేకుండా ప్రచురిస్తే లేదా చట్టాన్ని పాటించకపోతే ఆయా మీడియా సంస్థలపై లేదా స్వతంత్ర జర్నలిస్టులపై రూ. 200కోట్ల నుండి రూ. 250 కోట్ల వరకు జరిమానా విధించే అవకాశం ఉంది. అలాగే ఈ చట్టం కింద పౌరులకు తమ డేటాను తొలగించమని కోరే హక్కు ఉంటుంది.ఉదాహరణకు ఒక వ్యక్తి ఏదైనా నేరం పై కేసు నమోదై కోర్టులో విచారణను ఎదుర్కొంటున్నప్పుడు, మీడియా ఆ వార్తను డిజిటల్‌గా పబ్లిష్ చేస్తే సంబంధిత నిందితుడు తన అనుమతి లేకుండా తన పేరు, ఫోటో వాడారని, ఆ వార్తను ఇంటర్నెట్ తొలగించాలని డిమాండ్ చేయవచ్చు. ఈ పరిస్థితి వల్ల ప్రజా ప్రయోజనార్థం రాసిన నిజమైన వార్తలు కూడా డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లనుంచి మాయమైపోయే ప్రమాదం ఉంటుంది. ఈ కఠినమైన నిబంధనల దృష్టా జర్నలిస్టులు స్వేచ్ఛగా తమ విధులను నిర్వహించడానికి, వార్తా మూలాల గోప్యతను కాపాడడానికి ప్రత్యేక మినహాయింపులు అవసరమని డిజిటల్ న్యూస్ పబ్లిషర్స్ అసోసియేషన్ వాదిస్తోంది. 2018 నుండి 2021 వరకు ప్రతిపాదించిన చట్టం మునుపటి ముసాయిదాల్లో జర్నలిస్టులకు తమ వృత్తిపరమైన బాధ్యతల నిమిత్తం ప్రత్యేక మినహాయింపులు ఉండేవని, అయితే 2022 ముసాయిదాలో, 2023లో రూపొందించిన చట్టంలో ఈ మినహాయింపు తొలగించారని డిజిటల్ న్యూస్ పబ్లిషర్స్ తమ పిటిషన్‌లో పేర్కొన్నారు.దేశ చరిత్రలో బ్రిటిష్ పాలన లోనూ, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కాలం లోనూ పత్రికా స్వేచ్ఛను అణగదొక్కే సంఘటనలు ఎన్నో జరిగాయి. ఇప్పటికీ జరుగుతున్నాయి. మీడియాపై ఆంక్షలు విధించడం, చట్టాలను దుర్వినియోగం చేయడం, జర్నలిస్టులను వేధించడం వంటి సంఘటనలు జరిగాయి. 1951లో శాంతిభద్రతల పేరుతో పత్రికా స్వేచ్ఛపై కొన్ని పరిమితులు విధించారు. 19751977 లో ఎమర్జెన్సీ, 1988లో పరువునష్టం బిల్లు, 20092014లో ఇంటర్నెట్, సోషల్ మీడియా వేదికలపై నియంత్రణ, తదితర చర్యలు గతంలో ఉదాహరణగా నిలిచాయి. రాష్ట్రాల్లోని ప్రాంతీయ ప్రభుత్వాలు కూడా తమకు నచ్చని మీడియా సంస్థలపై అప్రకటిత నిషేధాజ్ఞలు విధించడం, కొందరి జర్నలిస్టులపై పోలీసులు తప్పుడు కేసులు బనాయించడం జరుగుతున్నాయి. 2003లో తమిళనాడులో ఒక ప్రముఖ ఆంగ్ల పత్రికలో వచ్చిన విమర్శనాత్మక వార్తా కథనాల కారణంగా ఆ పత్రికకు సంబంధించిన పాత్రికేయులు, ఉన్నతాధికారులకు అప్పటి రాష్ట్ర శాసనసభ జైలు శిక్ష విధించడం సంచలనం కలిగించింది.అయితే 2004 జులైలో ఆ తీర్మానాన్ని వెనక్కు తీసుకున్నారు. 2026 అక్టోబరులో సుప్రీం కోర్టు ఈ కేసుకు సంబంధించిన విచారణలను నిరర్థకమైనవిగా పరిగణించి ముగించడం గమనార్హం. అయితే భావప్రకటనా స్వేచ్ఛకు సంబంధించిన ప్రశ్నలకు ఇంకా సమాధానాలు లభించలేదు. ప్రజాస్వామ్యంలో పత్రికా స్వేచ్ఛ అనేది నిరంతరం సవాళ్లను ఎదుర్కొంటూనే ఉంది. కాలం మారినా, ప్రభుత్వాలు మారినా, అధికారంలో ఉన్న శక్తులు తమను ప్రశ్నించే మీడియా గొంతును అణచివేయడానికి చట్టాలను, అధికార యంత్రాంగాన్ని ఆయుధాలుగా వాడుకున్న సందర్భాలు స్పష్టంగా కనిపిస్తాయి. వ్యక్తిగత గోప్యత ముఖ్యమే అయినా, ప్రభుత్వ లేదా ప్రజా పదవుల్లో ఉన్నవారి దుష్ప్రవర్తనపై చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా పరిశీలన జరగకుండా అడ్డుకోవడానికి గోప్యతను ఒక సాధనంగా ఉపయోగించకూడదు. వ్యక్తుల గోప్యతను కాపాడటం, అధికారంలో ఉన్న వారిని ప్రశ్నించడానికి పాత్రికేయులకు అవకాశం కల్పించడం ఈ రెండూ పరస్పర విరుద్ధమైన లక్ష్యాలుగా ఉండకూడదు. ఈ రెండింటి మధ్య సమతుల్యతను చట్టమే కాపాడాలి.


యువతలో బిజెపిపై వ్యతిరేకత కనిపిస్తోంది: మహేష్ కుమార్ గౌడ్



హైదరాబాద్: నాగ్‌పూర్‌లో బిజెపిని ఓడించామని టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. బిజెపికి బ్యాలెట్ ద్వారా బుల్లెట్ దించామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..ప్రధాని నరేంద్ర మోదీ ప్రాతినిధ్యం వహిస్తున్న వారణాసిలోనూ బిజెపి ఓటమి పాలైందని, బిజెపి జాతీయ అధ్యక్షుడి స్థానంలోనూ ఓడిపోయిందని వ్యాఖ్యానించారు. బిజెపి పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఉందని, ముఖ్యంగా యువతలో అసంతృప్తి కనిపిస్తోందని అన్నారు. నవంబర్ 1న ఢిల్లీలో నిర్వహించనున్న ర్యాలీలో పాల్గొంటామని, రైళ్ల కేటాయింపు విషయంలో కేంద్రంపై ప్రధాని మోదీ ఒత్తిడి కారణంగానే రైళ్లు కేటాయించడం లేదని ఆరోపించారు. రైళ్లు ఇవ్వకపోతే బస్సుల్లో వెళ్లి ర్యాలీలో పాల్గొంటామని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

భవనాలు పెంచారు.. బోధకులను మరిచారు! వైద్య విద్యలో తీవ్ర సంక్షోభం

- 329 అధ్యాపక పోస్టులు ఖాళీ.. నాణ్యమైన వైద్య విద్యపై తీవ్ర ప్రభావం
- 338 పోస్టులు గుర్తిస్తే.. 233 మాత్రమే భర్తీ.. 105 పోస్టులు ఇంకా ఖాళీ
- కొత్తగా 14 వైద్య కళాశాలలు.. 224 అధ్యాపక పోస్టుల భర్తీకి ఎదురుచూపులు
- ములుగు వైద్య కళాశాలలో వసతి దుస్థితి.. నేలపైనే విద్యార్థుల నిద్ర
- జాతీయ వైద్య మండలి నిబంధనలు కాగితాలకే పరిమితమయ్యాయా?
- అర్హత ఉన్నా పదోన్నతుల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న సిబ్బంది



హైదరాబాద్ /ములుగు జోర్దార్ ప్రతినిధి)

1. ప్రభుత్వ లెక్కల్లో దాగిన నిజాలు – 338 పోస్టుల కథ

2025-26 విద్యా సంవత్సరానికి గాను రాష్ట్రంలోని ప్రభుత్వ శుశ్రూష కళాశాలల్లో అధ్యాపక పోస్టులను భర్తీ చేయడానికి నాలుగవ ఉత్తరంలో పేర్కొన్న విధంగా మొత్తం 338 ఖాళీలను గుర్తించి ఉన్నతాధికారులకు నివేదించారు. ఇందులో మొదటి ప్రాంతానికి చెందినవి 167 పోస్టులు, రెండవ ప్రాంతానికి చెందినవి 171 పోస్టులు. ఈ పోస్టులన్నీ స్నాతకోత్తర విద్యార్హత కలిగి, అనేక సంవత్సరాలుగా సేవా విభాగంలో పనిచేస్తున్న అర్హులైన సిబ్బంది నుండి పదోన్నతి ద్వారా భర్తీ చేయాల్సినవి. అంటే బయటి నుండి కొత్త నియామకం కాదు, లోపల ఉన్న అర్హులకు ఇవ్వాల్సిన పదోన్నతి.

2. సగం భర్తీ, సగం మిగులు – 105 పోస్టులు ఇప్పటికీ ఖాళీ

ఈ 338 పోస్టులకు గాను శాఖాపరమైన పదోన్నతి సంఘం సమావేశం నిర్వహించి కేవలం 233 పోస్టులను మాత్రమే భర్తీ చేయగలిగారు. ఈ భర్తీ కూడా కేవలం 21 ప్రభుత్వ శుశ్రూష కళాశాలలకే పరిమితమైంది. అందులో మొదటి ప్రాంతంలో 10 కళాశాలల్లో 115 పోస్టులు, రెండవ ప్రాంతంలో 11 కళాశాలల్లో 118 పోస్టులు భర్తీ అయ్యాయి. ఫలితంగా నేటికీ 105 అధ్యాపక పోస్టులు ఖాళీగానే దర్శనమిస్తున్నాయి. అందులో మొదటి ప్రాంతంలో 52, రెండవ ప్రాంతంలో 53 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సగం పోస్టులను భర్తీ చేసి, సగం వదిలేయడం అంటే విద్యార్థులకు సగం చదువు మాత్రమే చెప్పినట్టు కాదా?

3. పాత కొరత తీర్చకుండా కొత్త కళాశాలల హడావుడి – 224 పోస్టుల సృష్టి

ఇక్కడే ప్రభుత్వ ఆలోచనా విధానంలోని లోపం బయటపడుతోంది. పాత 105 పోస్టులను భర్తీ చేయకుండానే, ఐదవ ఉత్తరంలోని ప్రభుత్వ ఉత్తర్వు ద్వారా కొత్తగా 14 ప్రభుత్వ శుశ్రూష కళాశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. వీటిలో మొదటి ప్రాంతంలో 6, రెండవ ప్రాంతంలో 8 కళాశాలలు ఉన్నాయి. ఈ కొత్త కళాశాలల కోసం వివిధ విభాగాల్లో 224 కొత్త అధ్యాపక పోస్టులను సృష్టించింది. అందులో మొదటి ప్రాంతంలో 96, రెండవ ప్రాంతంలో 128 పోస్టులు ఉన్నాయి. ఈ కళాశాలలన్నీ హైదరాబాద్ లోని వైద్య విద్యా సంచాలకుల పరిపాలనా నియంత్రణలో ఉన్నాయి. అంటే పాత ఖాళీలు 105, కొత్త ఖాళీలు 224 కలిపి మొత్తం 329 పోస్టులు అధ్యాపకులు లేకుండా ఉన్నాయి. అందులో మొదటి ప్రాంతంలో 148, రెండవ ప్రాంతంలో 181 పోస్టులు. భవనాలు కట్టడం గొప్ప కాదు, వాటిలో చదువు చెప్పే అధ్యాపకుడు ఉండాలి.

4. ములుగు ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థుల నరకయాతన – వసతి గృహాల దుస్థితి

మరోవైపు శుశ్రూష కళాశాలల్లో అధ్యాపక కొరత ఉంటే, వైద్య కళాశాలల్లో విద్యార్థుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ములుగు ప్రభుత్వ వైద్య కళాశాలలో దజన్ల కొద్దీ విద్యార్థులను ఒకే గదిలో వసతి గృహం పేరుతో కుక్కి ఉంచుతున్నారనే వార్తలు తీవ్ర కలవరపాటుకు గురిచేస్తున్నాయి. మంచాలు లేవు, బల్లలు లేవు, బీరువాలు లేవు, తగినంత మరుగుదొడ్డి సౌకర్యాలు లేవు. విద్యార్థులు నేలపై పడుకోవాల్సిన పరిస్థితి. వైద్యులు కావడానికి 14 నుండి 18 గంటల పాటు నిరంతరం చదివే విద్యార్థులకు ఇదేనా ప్రభుత్వం ఇచ్చే కనీస గౌరవం? ఇది వసతి గృహమా లేక సామూహిక శిబిరమా?

5. జాతీయ వైద్య మండలి నిబంధనలు ఏం చెబుతున్నాయి – ఉల్లంఘన ఎలా జరుగుతోంది

జాతీయ వైద్య మండలి కనీస ప్రమాణాల నిబంధనలు చాలా స్పష్టంగా ఉన్నాయి. కళాశాలలో చేరిన మొత్తం విద్యార్థులలో కనీసం 75 శాతం మందికి, అంతర్గత శిక్షణ వైద్యులకు, నివాస వైద్యులకు పూర్తి సామగ్రితో కూడిన వసతి గృహాన్ని కల్పించాలి. ప్రతి విద్యార్థికి విడిగా కుర్చీ, బల్ల, మంచం, పూర్తి స్థాయి బీరువా ఇవ్వాలి. ప్రతి విద్యార్థికి కనీసం 9 చదరపు మీటర్ల స్థలం ఉండాలి. ప్రతి గదిలో ముగ్గురికి మించి ఉండకూడదు, గది పరిమాణం 27 చదరపు మీటర్ల కంటే తక్కువ ఉండకూడదు. గదులు ఒంటరి లేదా ఇద్దరు ఉండే విధంగా ఉండటం మంచిది. కానీ ములుగులో జరుగుతున్నది దీనికి పూర్తి విరుద్ధం. డజన్ల మందిని ఒకే గదిలో ఉంచడం, మంచాలు లేకపోవడం, వ్యక్తిగత సామగ్రి లేకపోవడం, మరుగుదొడ్లు సరిగా లేకపోవడం ఇవన్నీ నిబంధనలకు తూట్లు పొడవడమే. నిబంధనలు కేవలం కాగితాలపైనే ఉన్నాయి, క్షేత్రంలో అమలు కావడం లేదు అనడానికి ఇదే ప్రత్యక్ష నిదర్శనం.

6. ఈ నిర్లక్ష్యం వల్ల జరిగే తీవ్ర నష్టం – విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం

అధ్యాపకుడు లేకపోతే నాణ్యమైన విద్య ఎలా వస్తుంది? సరైన వసతి, నిద్ర, విశ్రాంతి, పరిశుభ్రత లేకపోతే విద్యార్థి 14 గంటలు ఎలా చదవగలడు? శుశ్రూష కళాశాలల్లో అధ్యాపక కొరత వల్ల విద్యార్థులకు పాఠాలు సరిగా జరగడం లేదు, వైద్య కళాశాలల్లో వసతి గృహాల దుస్థితి వల్ల విద్యార్థులు మానసికంగా, శారీరకంగా కుంగిపోతున్నారు. ప్రభుత్వం కొత్త కళాశాలల సంఖ్యను పెంచుతున్నామని గొప్పగా చెప్పుకుంటోంది, కానీ ఉన్న కళాశాలల్లోనే ప్రమాణాలను పాటించడం లేదు. ఇది వైద్య విద్యా వ్యవస్థను బలహీనపరచడమే కాకుండా, రేపటి వైద్యుల నాణ్యతను కూడా దెబ్బతీస్తుంది.

7. అర్హులైన సిబ్బంది ఆవేదన – ఏళ్ల తరబడి ఎదురుచూపులు

వైద్య విద్యా సంచాలకుల నియంత్రణలో పనిచేస్తున్న స్నాతకోత్తర అర్హత కలిగిన వందలాది మంది సిబ్బంది ఏళ్ల తరబడి పదోన్నతి కోసం ఎదురుచూస్తున్నారు. అర్హత ఉన్నా, జ్యేష్ఠత ఉన్నా, సేవా అనుభవం ఉన్నా శాఖాపరమైన పదోన్నతి సంఘం సమావేశాన్ని సకాలంలో నిర్వహించకపోవడం వల్ల వారికి న్యాయం జరగడం లేదు. ఇది వారి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తోంది.

8. ప్రభుత్వానికి మా తీవ్ర డిమాండ్లు మరియు హెచ్చరిక

ఈ నేపథ్యంలో ప్రభుత్వాన్ని మేము తీవ్రంగా డిమాండ్ చేస్తున్నాము:


1. వెంటనే శాఖాపరమైన పదోన్నతి సంఘం సమావేశాన్ని నిర్వహించి, జ్యేష్ఠత మరియు అర్హత ప్రాతిపదికన మొత్తం 329 అధ్యాపక పోస్టులను – మొదటి ప్రాంతంలో 148, రెండవ ప్రాంతంలో 181 – వెంటనే భర్తీ చేయాలి.
2. ములుగు ప్రభుత్వ వైద్య కళాశాలతో సహా అన్ని కొత్త వైద్య కళాశాలల్లో జాతీయ వైద్య మండలి నిబంధనల ప్రకారం వసతి గృహాలను తక్షణమే మెరుగుపరచాలి. ప్రతి విద్యార్థికి మంచం, బల్ల, కుర్చీ, బీరువా, 9 చదరపు మీటర్ల స్థలం, పరిశుభ్రమైన మరుగుదొడ్లు కల్పించాలి.
3. నిబంధనలు ఉల్లంఘించిన కళాశాలలపై చర్యలు తీసుకోవాలి, తనిఖీ నివేదికలను బహిరంగపరచాలి.ప్రమా ణాలు కేవలం పత్రాలలో రాసుకోవడానికి కాదు, క్షేత్రంలో అమలు చేయడానికి. ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని చర్యలు తీసుకోకపోతే, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అధ్యాపక సంఘాలు కలిసి పెద్ద ఎత్తున ఉద్యమించక తప్పదని హెచ్చరిస్తున్నాము.

కోట్లు దిగమింగే ఐటిఐ లో అక్రమ రెగ్యులేషన్ పొందిన వారిపై చర్య తీసుకోరా..?

- 120 మంది అర్హత లేని వారికి ప్రమోషన్ ఎలా ఇస్తారు
- 2023లో అర్హత లేని వారికి రెగ్యులర్ చేసిన వారిని సస్పెండ్ చేయరా
- తెలంగాణలో అతిపెద్ద ఐటీఐ రెగ్యులర్ స్కాంపై ఏసీబీ విజిలెన్స్ విచారణ జరిపించండి
- సీఎం రేవంత్ రెడ్డి జర దేకో...

హైదరాబాద్ జోర్దార్ ప్రతినిధి

తెలంగాణలో ఐటీఐల్లో 2023లో జరిగిన అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్ల రెగ్యులరైజేషన్ వ్యవహారం మరోసారి వివాదాస్పదంగా మారింది. అర్హతలు లేని వారికి నిబంధనలకు విరుద్ధంగా రెగ్యుల రైజేషన్ కల్పించారని, ఇప్పుడు అదే వ్యక్తులకు పదోన్నతులు కల్పించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారని సామా జికవేత్త రాధాకృష్ణ ఆరోపించారు. ఈ వ్యవహారంపై ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే ఏసీబీ లేదా విజిలెన్స్‌తో సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.2023లో జరిగిన రెగ్యులరైజేషన్‌లో సుమారు 120 మంది అర్హత లేని వారికి ప్రయోజనం కల్పించారనే ఆరోపణలు ఉన్నాయని రాధాకృష్ణ పేర్కొన్నారు. ముఖ్యంగా స్థానికత, విద్యార్హతలు, అవసరమైన యోగ్యతా ధ్రువపత్రాలు, నియామక నిబంధనలను పరిశీలించకుండా కొందరిని రెగ్యులర్ చేశారనే ఆరోపణలపై స్పష్టత రావాల్సి ఉందన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులను పక్కనపెట్టి అనర్హులకు అవకాశం కల్పించినట్లయితే అందుకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇదే సమయంలో ఐటీఐల్లో డీటీవో పదోన్నతుల కోసం సీనియారిటీ జాబితా ప్రకటించడంపైనా అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. హైదరాబాద్, వరంగల్ ప్రాంతీయ ఉప సంచాలకుల పరిధిలో ప్రకటించిన జాబితాలో మొత్తం 223 మంది ఉన్నట్లు తెలుస్తుండగా, వారిలో కొందరికి నిబంధనల ప్రకారం అవసరమైన అర్హత పత్రాలు లేవని నిరుద్యోగులు ఆరోపిస్తున్నారు. రెగ్యులరైజేషన్ ప్రక్రియపై అభ్యంతరాలు, అర్హతలపై ప్రశ్నలు ఉన్న సమయంలోనే పదోన్నతుల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడం ఎందుకని వారు ప్రశ్నిస్తున్నారు.అర్హతలపై స్పష్టత రాకముందే సీనియారిటీని ఖరారు చేసి పదోన్నతులు కల్పిస్తే భవిష్యత్తులో సమస్యలు తలెత్తే అవకాశం ఉందని రాధాకృష్ణ అన్నారు. ముందుగా 2023 రెగ్యులరైజేషన్ ప్రక్రియలో నిబంధనలు ఎలా అమలు చేశారు? ఎవరి ఆధారంగా అర్హతలు నిర్ణయించారు? అర్హత పత్రాలు లేని వారికి ఎలా ప్రయోజనం కల్పించారు? అనే అంశాలపై విచారణ జరపాలని కోరారు.అంతేకాకుండా రెగ్యులరైజేషన్ సమయంలో అక్రమంగా డబ్బులు వసూలు చేశారనే ఆరోపణలపైనా దర్యాప్తు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో మధ్యవర్తులుగా వ్యవహరించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల ఆస్తులు, బ్యాంకు లావాదేవీలను కూడా విచారణ పరిధిలోకి తీసుకురావాలని కోరారు. ఆరోపణలు నిజమని తేలితే అక్రమంగా ప్రయోజనం పొందిన వారితో పాటు వారికి సహక రించిన అధికారులపైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఒకవైపు అర్హత కలిగిన అభ్యర్థులు అవకాశాల కోసం ఎదురుచూస్తుండగా, మరోవైపు అర్హతలపై ప్రశ్నలు ఉన్నవారికి పదోన్నతులు కల్పించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించడం తీవ్ర చర్చకు దారితీస్తోంది. ఈ నేపథ్యంలో 2023లో జరిగిన ఏటీవోల రెగ్యులరైజేషన్‌పై పూర్తి స్థాయి విచారణ పూర్తయ్యే వరకు డీటీవో పదోన్నతుల ప్రక్రియను నిలిపివేయాలని రాధాకృష్ణ డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సంబంధిత మంత్రి వివేక్ వెంకటస్వామి, ఉపాధి--శిక్షణ శాఖ ఉన్నతాధికారులు ఈ వ్యవహారంపై తక్షణమే స్పందించాలని కోరారు. ఆరోపణల్లో వాస్తవం లేకపోతే అధికారికంగా వివరాలు వెల్లడించి అనుమానాలను నివృత్తి చేయాలని, ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయమైన విచారణ జరపకపోతే రాష్ట్రవ్యా ప్తంగా ఆందోళన చేపడతామని రాధాకృష్ణ హెచ్చరించారు.





RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం
శుక్రవారం,
అక్టోబర్ 30 2026

జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు

భీమారం క్రీడాకారుడు ఎంపిక



హసన్ పర్తి,జోర్దార్ ప్రతినిధి:గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ పరిధిలోని 55వ డివిజన్ భీమారం గ్రామానికి చెందిన గాదం సహదేవ్ జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికయ్యారు. గత నెలలో హైదరాబాద్‌లోని శంషాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో 74 కేజీల విభాగంలో పాల్గొని తన ప్రతిభను చాటుకున్నారు. దీంతో జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించారు.నవంబర్ 1 నుంచి 4వ తేదీ వరకు కేరళ రాష్ట్రంలోని కన్నూరులో నిర్వహించనున్న ఆల్ ఇండియా నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో సహదేవ్ పాల్గొననున్నారు.ఈ సందర్భంగా నేషనల్ పవర్ లిఫ్టింగ్ జిమ్ కోచ్ సంఘాల కమలాకర్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యమకారుడు ఆకుల కుమార్ సహదేవ్‌ను అభినందించారు.

జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను

సకాలంలో సాధించాలి



- జూమ్ సమావేశంలో వైద్యాధికారులకు డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య సూచనలు

హనుమకొండ,జోర్దార్ ప్రతినిధి:జిల్లాలో అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సకాలంలో సాధించి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య సూచించారు. గురువారం జిల్లాలోని ప్రాథమిక, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, పర్యవేక్షక సిబ్బందితో జూమ్ సమావేశం నిర్వహించి, వివిధ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు.

ఈ సందర్భంగా మాతా శిశు ఆరోగ్య సేవలు, సాధారణ టీకాల కార్యక్రమం,టీబీ ముక్త్ భారత్, దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నియంత్రణ, అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్, ఎల్‌సీడీసీ సర్వే తదితర అంశాలపై సమీక్షించారు. గర్భిణీలకు సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించాలని, అర్హులైన చిన్నారులు, గర్భిణీలకు 100 శాతం టీకాలు అందించాలని సూచించారు. క్షయవ్యాధి లక్షణాలున్న వారిని ముందుగా గుర్తించి చికిత్స అందించాలని, డెంగ్యూ, మలేరియా నివారణకు డ్రై డే కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.మధుమేహం, రక్తపోటు,క్యాన్సర్ వంటి వ్యాధులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి, బాధితులకు తగిన చికిత్స అందించాలని తెలిపారు. వైద్యాధికారులు క్షేత్రస్థాయి పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ రికార్డులు, ఆన్‌లైన్ నమోదులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు డీఎంహెచ్ఓ డాక్టర్ మదన్ మోహన్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ మురళి, డాక్టర్ రజిత,డాక్టర్ కృష్ణారావు, డాక్టర్ ప్రదీప్ రెడ్డి, మాస్ మీడియా అధికారి ప్రసాద్, సూపర్‌వైజర్లు పద్మజ, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాగారం గ్రామంలో మహిళలకు

క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

- సర్పంచ్ లావణ్య సంతోష్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



హసన్‌పర్తి,జోర్దార్ ప్రతినిధి:హసన్‌పర్తి మండల నాగారం గ్రామంలో గ్రామ సర్పంచ్ సందరాజు లావణ్య సంతోష్ ఆధ్వర్యంలో వికాస తరంగిణి సంస్థ సహకారంతో మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, హోమియోపతి వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా మహిళలకు క్యాన్సర్‌కు సంబంధించిన ప్రాథమిక పరీక్షలు నిర్వహించడంతో పాటు, వ్యాధులపై అవగాహన కల్పించారు.మహిళలు తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని హోమియోపతి వైద్యుల ద్వారా వైద్య సేవలు అందించారు.

ఈసందర్భంగా సర్పంచ్ సందరాజు లావణ్య మాట్లాడుతూ,మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని,క్యాన్సర్ వంటి వ్యాధులను ప్రారంభ దశలో గుర్తించడం ద్వారా సకాలంలో వైద్య సహాయం పొందవచ్చని తెలిపారు.గ్రామీణ ప్రాంత మహిళలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన వికాస తరంగిణి సంస్థ ప్రతినిధులు, వైద్యులకు లావణ్య సంతోష్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుమనవాణి, పంచాయతీ కార్యదర్శి గరిగే ప్రశాంతి, ఉప సర్పంచ్,వార్డు సభ్యులు,మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లాడి తిరుపతిరెడ్డి, రావుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ వ్యసనం.. మత్తు పదార్థాలు..

సైబర్ నేరాలపై అప్రమత్తతే రక్షణ!

- కృష్ణవేణి విద్యార్థులకు రామగిరి పోలీసుల అవగాహన పాఠాలు
- పోలీసుల విధులు, ఎఫ్ఐఆర్ నమోదు, నేరాల దర్యాప్తుపై ప్రత్యేక అవగాహన



రామగిరి, జోర్దార్ ప్రతినిధి:విద్యార్థి దశలోనే క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని రామగిరి పోలీసులు సూచించారు. నేటి యువతను పట్టిపీడిస్తున్న మొబైల్ ఫోన్ వ్యసనం, మత్తు పదార్థాల వినియోగం, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహిస్తున్న పోలీసు పతాక దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా కల్వచర్ల గ్రామంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక అవగాహన ప్రదర్శన, సామాజిక అనుసంధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రామగిరి పోలీస్ స్టేషన్ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీసు వ్యవస్థ పనితీరు నుంచి విద్యార్థులు ఎదుర్కొనే ఆధునిక సవాళ్ల వరకు పలు అంశాలను వివరించారు.

పోలీస్ స్టేషన్ పనితీరు.. నేర దర్యాప్తు ఎలా సాగుతుంది?

పోలీసులు నిత్యం నిర్వహించే విధులు, ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే విధానం, ప్రథమ సమాచార నివేదిక (ఎఫ్ఐఆర్) నమోదు ప్రక్రియ, నేరం జరిగినప్పుడు చేపట్టే దర్యాప్తు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు అందినప్పటి నుంచి దానిపై చట్ట ప్రకారం తీసుకునే చర్యల వరకు వివరించారు. కమాండ్ కంట్రోల్ వ్యవస్థ పనితీరు, అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల స్పందన, ప్రజల భద్రతలో పోలీసు సిబ్బంది పోషించే పాత్రను తెలియజేశారు. పోలీసు వ్యవస్థపై విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వివరించారు.

మొబైల్ వ్యసనం.. భవిష్యత్తుకు ఆటంకం

సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో మొబైల్ ఫోన్ల వినియోగం అవసరమైనప్పటికీ, వాటికి బానిసలుగా మారడం విద్యార్థుల చదువు, ఏకాగ్రత, వ్యక్తిగత జీవితంపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందని పోలీసులు వివరించారు. సామాజిక మాధ్యమాల వినియోగంలో పరిమితులు పాటించాలని, అపరిచిత వ్యక్తులతో ఆన్‌లైన్‌లో పరిచయాలు పెంచుకునేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సలహాలను పాటిస్తూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

యువతను తప్పుదోవ పట్టించే మత్తు పదార్థాల వినియోగం పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరించారు. స్నేహితుల ఒత్తిడితోనో, సరదా కోసమో చెడు అలవాట్లకు బానిసలు కావద్దని సూచించారు. అనుమానాస్పద పరిచయాలు, మత్తు పదార్థాల వినియోగానికి ప్రోత్సహించే వ్యక్తులకు దూరంగా ఉండాలని, అలాంటి పరిస్థితులు ఎదురైతే తల్లిదండ్రులు లేదా ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. విద్యార్థి దశలో తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తుపై ప్రభావం చూపుతాయని, క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని అలవర్చుకోవాలని పేర్కొన్నారు.

సైబర్ మోసాలకు గురైతే వెంటనే ఫిర్యాదు చేయాలి

ఆన్‌లైన్ మోసాలు, నకిలీ సందేశాలు, అనుమానాస్పద లింకులు, వ్యక్తిగత వివరాలు దొంగిలించే ప్రయత్నాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. తెలియని వ్యక్తులకు బ్యాంకు వివరాలు, రహస్య సంకేతాలు, ధృవీకరణ సంకేతాలను (ఓటీపీ) ఎట్టి పరిస్థితుల్లోనూ వెల్లడించవద్దని తెలిపారు. అనుమానాస్పద లింకులను తెరవకూడదని, సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత సమాచారాన్ని పరిమితంగా పంచుకోవాలని వివరించారు.ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా ల1930లి నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయం కోసం 112 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

సైబర్ నేరం జరిగిన వెంటనే స్పందించడం, అందుబాటులో ఉన్న లావాదేవీల వివరాలు, సందేశాలు వంటి ఆధారాలను భద్రపరచుకోవడం ముఖ్యమని వివరించారు.

నేరాలకు దూరంగా ఉండాలి.. భవిష్యత్తును కాపాడుకోవాలి

చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడటం వల్ల పోలీసు రికార్డుల్లో పేరు నమోదయ్యే పరిస్థితులు ఎదురుకావచ్చని, అలాంటి పరిణామాలు వ్యక్తిగత జీవితంతో పాటు భవిష్యత్తులో విద్య, ఉద్యోగ అవకాశాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందని పోలీసులు వివరించారు.

ఇతరుల ప్రలోభాలకు లోనుకాకుండా, చట్టాలను గౌరవిస్తూ బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని విద్యార్థుల కు సూచించారు.

పోలీసులకు పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు

విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించడంతో పాటు, సమాజంలో ఎదురయ్యే సమస్యలను గుర్తించి వాటి నుంచి ఎలా రక్షించుకోవాలో వివరించిన రామగిరి పోలీసులకు పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు బర్ల శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందించడంతో పాటు, పోలీసు వ్యవస్థపై అవగాహనను బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రామగిరి పోలీస్ స్టేషన్ అధికారి శ్రీనివాస్, ఏఎస్ఐ స్వామి, పోలీసు సిబ్బంది, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఉపాధ్యాయులు, పదో తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

హసన్‌పర్తిని కరువు మండలంగా

ప్రకటించడంపై కృతజ్ఞతలు



హసన్‌పర్తి,జోర్దార్ ప్రతినిధి:హసన్‌పర్తి మండలాన్ని కరువు మండలంగా ప్రత్యేకంగా గుర్తించి ప్రకటించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.కరువు ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు, వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు ప్రజలకు కనీస సదుపాయాలు, తాగునీటి సరఫరాపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు.

ముత్తె అరవింద్ కళ్యాణ్ కుటుంబానికి

పెరిక సంఘం నాయకుల పరామర్శ



రామగిరి జోర్దార్ ప్రతినిధి: పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన ముత్తె అరవింద్ కళ్యా ణ్ హనుమకొండలో జరిగిన బైక్ ప్రమాదంలో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని ముత్తే కళ్యాణి చంద్రమౌళి గార్లను పెరిక సంఘం నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కుటుంబ సభ్యులకు మనో ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటియు ఆర్జీ-3 జనరల్ సెక్రటరీ దొమ్మటి కోమురయ్య, రాజా పూర్ మాజీ ఉపసర్పంచ్ ఉగ్గే కుమార్, కందుల సదయ్య, కొట్టే భీమన్న, జిడుగు రాజేశం తది తరులు పాల్గొన్నారు.

బాలల భద్రతపై

విద్యార్థులకు న్యాయ అవగాహన



- పోక్సో చట్టంపై వివరించిన న్యాయమూర్తి ఆర్. సుధారాణి

ముత్తారం జోర్దార్ ప్రతినిధి:మంథని న్యాయ సేవల కమిటీ ఆధ్వర్యంలో గురువారం ముత్తారం మండలం దరియాపూర్‌లోని తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో 'సురక్షిత్ బచ్పన్ అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బాలల భద్రత, హక్కులు, చట్టపరమైన రక్షణలపై న్యాయ అవగాహన కల్పించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంథని కోర్టు అదనపు ప్రథమ శ్రేణి జూనియర్ సివిల్ జడ్జి ఆర్. సుధారాణి విద్యార్థులకు పోక్సో చట్టం--2012 గురించి వివరించారు. బాలలపై లైంగిక నేరాల నుంచి రక్షణ, వ్యక్తిగత భద్రత, పిల్లల హక్కులు, చట్టపరమైన రక్షణల గురించి అవగాహన కల్పించారు. అన్యాయం జరిగినప్పుడు భయపడకుండా సంబంధిత అధికారులను ఆశ్రయించాలని, తమ హక్కులపై అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మంథని కోర్టు ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి అనూరాధ, సహాయ ప్రభుత్వ న్యాయవాది ఆర్ధ కుమార్, సీనియర్ న్యాయవాది కేతిరెడ్డి రఘోత్తమ రెడ్డి, మంథని సబ్‌ఇన్‌స్పెక్టర్, పోలీసు సిబ్బంది, దరియాపూర్ సర్పంచ్ రాపల్లి రాజయ్య, న్యాయవాదుల బృందం పాల్గొన్నారు. బాలల రక్షణకు సంబంధించిన పలు అంశాలను వివరించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.అనంతరం పాఠశాలలో వృత్తి విద్యా కోర్సులు అభ్యసించి ఇంటర్నిషిప్ పూర్తి చేసిన విద్యార్థులకు న్యాయమూర్తి అపర్ణ చేతుల మీదుగా ధ్రువపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందిస్తూ, వృత్తి విద్య ద్వారా పొందిన నైపుణ్యాలను భవిష్యత్తులో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ కేసరి సంతోష్ కుమార్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

- రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి
- తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్



కరీంనగర్,జోర్దార్ ప్రతినిధి:ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులతో పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోతున్న రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని తెలంగాణ రక్షణ సేన కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లాను పూర్తిస్థాయిలో కరువు ప్రభావిత జిల్లాగా ప్రకటించి, రైతులకు న్యాయం చేయాలని కోరారు.ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పంటల సాగు కోసం అప్పులు చేసి పెట్టుబడులు పెట్టిన రైతులకు పంటలు చేతికందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం కరువు పరిస్థితులను గుర్తించి సహాయం అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు.కరీంనగర్ పట్టణం,కరీంనగర్ రూరల్, హుజురాబాద్ ప్రాంతాలను మాత్రమే కరువు మండలాల జాబితాలో చేర్చి,మిగిలిన ప్రాంతాల రైతులను విస్మరించడం అన్యాయమని విమర్శించారు.జిల్లాలోని అన్ని మండలాల్లో క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి, వర్షపాతం,పంటల నష్టం, సాగునీటి లభ్యత తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించాలని కోరారు. అర్హులైన రైతులందరికీ న్యాయమైన పరిహారం అందించాలని,వ్యవసాయ రుణాలు,సాగునీటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్న రైతులకు తక్షణ ఉపశమనం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వం స్పందించకపోతే తెలంగాణ రక్షణ సేన రైతాంగం పక్షాన పోరాటం చేస్తుందని హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు పిన్నింటి సంగీత రెడ్డి, నగర పార్టీ అధ్యక్షుడు రంగరవేణి లక్ష్మణ్, జిల్లా అధికార ప్రతినిధి కుతాడి శ్రీనివాస్, నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు బశేట్టి కృష్ణవేణి, నాయకులు శ్రీరాముల రమేష్, మడిపల్లి వినీత్, జంగ అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

రూరల్ ఎస్సై చొరవతో

పోగొట్టుకున్న ఫోన్ లభ్యం

జోగులాంబ గద్వాల జోర్దార్ ప్రతినిధి:గద్వాల మండలం పూడూరు గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు వెంకటేష్ పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను గద్వాల రూరల్ ఎస్సై సీహెచ్ శ్రీకాంత్ చొరవతో తిరిగి పొందారు. పాఠశాల నుంచి ఇంటికి వస్తున్న క్రమంలో మార్గమధ్యలో ఆయన మొబైల్ ఫోన్ పడిపోయింది. దీంతో ఫోన్ కోసం ప్రయత్నించినప్పటికీ లభించలేదు. ఐఎంఈఐ నంబరు ఆధారంగా ఫోన్ ఆచూకీని గుర్తించిన రూరల్ ఎస్సై సీహెచ్ శ్రీకాంత్ చొరవ తీసుకొని ఫోన్‌ను తిరిగి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పోగొట్టుకున్న ఫోన్‌ను బాధితుడు వెంకటేష్‌కు అందజేశారు. తన ఫోన్‌ను తిరిగి అందించిన ఎస్సై సీహెచ్ శ్రీకాంత్‌కు వెంకటేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలపై
మంత్రికి ఎమ్మెల్యే వినతి

- పోస్టుల భర్తీకి, ఓపీ, స్కానింగ్ సేవల మెరుగుదలకు చర్యలు
- మంత్రి హామీ



హైదరాబాద్, జోర్దార్ ప్రతినిధి:హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించి, మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కోరారు. గురువారం తెలంగాణ సచివాలయంలో మంత్రిని కలిసి ఆసుపత్రి సమస్యలపై వినతిపత్రం అందజేశారు.

ఆసుపత్రిలో వైద్యులు, నర్సుల ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, రోగులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. విధుల నిర్వహణలో సిబ్బంది నిర్లక్ష్యంపై పర్యవేక్షణ చేపట్టి, బాధ్యతారహితంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో రోగులు వస్తుంటారని, అవసరమైన వైద్య పరీక్షలు అందుబాటులో లేకపోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే నాణ్యమైన వైద్యం అందేలా అవసరమైన చర్యలు కల్పించాలని కోరారు. ఎమ్మెల్యే వినతిపై మంత్రి దామోదర రాజనర్సింహ వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది పనితీరుపై చర్యలు తీసుకోవడంతో పాటు ఖాళీ పోస్టులను భర్తీ చేస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

పంట నష్టాలను తగ్గించేందుకు
సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటించాలి

జోగులాంబ గద్వాల జోర్దార్ ప్రతినిధి:పంటల్లో చీడపీడలను ప్రారంభ దశలోనే గుర్తించి, శాస్త్రీయ సస్యరక్షణ పద్ధతులు పాటించడం ద్వారా పంట నష్టాలను తగ్గించుకొని మెరుగైన దిగుబడులు సాధించవచ్చని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త, సమన్వయకర్త డాక్టర్ పి. అర్చన సూచించారు. గురువారం ఆలంపూర్ డివిజన్ పరిధిలోని భుక్కాపురం, జోగులాంబ, ఆలంపూర్ గ్రామాల్లో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, పాలెం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు.

మిరప పంటలో బోరాన్, మెగ్నీషియం లోపాలను గుర్తించి, వాటి నివారణకు తగిన పోషకాలను పిచికారీ చేయాలని సూచించారు. పత్తి పంటలో గులాబీ రంగు కాయతొలుచు పురుగు ఉనికిని గుర్తించి, రెండో ఏర పూర్తయిన తర్వాత పంటను కొనసాగించడం ఆర్థికంగా లాభదాయకం కాని




పరిస్థితుల్లో పంటను తొలగించి, పత్తి అవశేషాలను సక్రమంగా తొలగించాలని తెలిపారు.

సుమారు 50 రోజుల వయస్సున్న మినుము పంటలో పసుపు రంగు మొజాయిక్ వైరస్, మారుకా పురుగు లక్షణాలను గుర్తించారు. వైరస్ వ్యాప్తిని తగ్గించేందుకు రసం పీల్చే పురుగులను నియంత్రించాలని, మారుకా పురుగు నివారణకు ఎకరానికి 80 మిల్లీలీటర్ల యాంప్లిగో వినియోగించాలని సూచించారు. సుమారు 30 రోజుల వయస్సున్న శనగ పంటలో బీట్ ఆర్మీవార్మ్ పురుగును గుర్తించి, గుడ్ల సమూహాలు, చిన్న లార్వాలను సేకరించి నాశనం చేయాలని తెలిపారు.

మొక్కజొన్న పంటలో ఫాల్ ఆర్మీవార్మ్ పురుగు తీవ్రంగా ఆశించినందున పంటను తరచుగా పరిశీలిస్తూ అవసరమైన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. సుమారు రెండు నెలల వయస్సున్న పొగాకు పంట ఆరోగ్యంగా ఉన్నందున ప్రస్తుతం పురుగుమందుల పిచికారీ అవసరం లేదని, పంటను నిరంతరం పరిశీలించాలని తెలిపారు.

ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో పాలెం శాస్త్రవేత్త లు ఏ. శ్రీరామ్, కె. మమత, జి. మాధురి, డాక్టర్ ఎం. శంకర్, ఆలంపూర్ డివిజన్ వ్యవసాయ అధికారి నాగార్జున, పలువురు రైతులు పాల్గొన్నారు.

ప్రాణాలు తీస్తున్న" ఇయర్ ఫోన్స్"



ఆనందం కోసం పాటలు మాటలు వినడానికి నిత్యం అనేక మంది చెవుల్లో పెట్టుకునే ఇయర్ ఫోన్స్ ప్రాణాలు తీస్తున్నాయి .ఏమీ పట్టించుకోకుండా.. ఏ మాత్రం స్పృహ లేకుండా రైల్వేట్రాక్ పక్కన ఇయర్ ఫోన్ పెట్టుకొని మాట్లాడుతూ నడుస్తున్న ఓ వ్యక్తిని వెనుక నుంచి వేగంగా దూసుకొచ్చిన రైలు విశాఖ పట్నం మరియు హైదరాబాద్ లో ఢీకొట్టి వెళ్లిపోయింది. దాంతో ఆ యువకులు దుర్మరణం చెందారు . ఈ హృదయ విదారక దృశ్యం ఎవరి గుండెలనైనా బరువెక్కించక మానదు. అనేక ప్రాంతాల్లో ఇలాంటి ప్రమాదాలు జరిగి తనువు చాలుస్తున్నారు.విశాఖ హైదరాబాద్ లలో ఇటీవల ఈ ప్రమాదములు జరిగాయి.నిత్యం అనేక చోట్ల జరుగుతూ వున్నాయి.ఇయర్ ఫోన్ను వినోదాన్ని పంచుతున్నాయా లేక కళ్లముందే పొంచి ఉన్న మృత్యువు కేకను కూడా వినిపించకుండా చేస్తున్నాయా? నిండు జీవితం కంటే ఆ ఫోన్ కాల్ అంత అత్యవసరమా, ఇంట్లో ఎదురుచూసే కుటుంబ సభ్యుల కంటే ఆ పాటలు అంత ముఖ్యమైనవా? ఒక్కసారి ఆలోచించండి అంటూ నెటిజన్లు సామాజిక మాధ్యమములలో పోస్టులు పెడుతూ వున్నారు

బైక్, కారు, లారీ, బస్సు, ఆటో, ట్రాలీ ఇలా వాహనం ఏదైనా.. వాహనదారులతో పాటు.. నడుచుకుంటూ వెళ్లే పాదచారులు సైతం 60 శాతానికి పైగా చేతిలో సెల్‌ఫోన్, చెవిలో ఇయర్‌ఫోన్, ఇయర్ బర్డ్స్ పెట్టుకొని డ్రైవింగ్ చేస్తున్నారు. పాదచారులు మాట్లాడుకుంటూ, పాటలు వింటూ రోడ్డుపై నడుస్తూ.. కనీస జాగ్రత్తలు తీసుకోకుండా రోడ్లు దాటుతున్నారు. కొందరైతే.. హెల్మెట్ లోపల సెల్‌ఫోన్ పెట్టి మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తున్నారు. ఆటోలు, క్యాబ్‌లు, ఉబర్ బైక్‌లు నడిపేవారు గూగుల్ మ్యాప్‌లు, వీడియోలు, లొకేషన్లు చూస్తూ రోడ్డుపై డ్రైవింగ్ చేస్తున్నారు. పక్కన వచ్చే వాహనదారులను పట్టించుకోకుండా, హారన్ కొట్టినా వినిపించుకోకుండా నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమతున్నారు.

నిజానికి ఈ సృష్టిలో ప్రాణానికి మించిన అత్యవసరమైన ఫోన్ కాల్ ఏదీ ఉండదు. ప్రాణం గాల్లో కలిసిపోతే ఏ శక్తీ తిరిగి తీసుకురాలేదు. మీ కుటుంబానికి మిగిలేది జీవితాంతం తీరని శోకం, అంతులేని విషాదం మాత్రమే. ముఖ్యంగా యువత రోడ్లపై నడుస్తున్నప్పుడు, వాహనాలు నడుపుతున్నప్పుడు, రైల్వే ట్రాక్‌ల సమీపంలో బస్ స్టేషన్స్ లలో ప్రధాన రోడ్ల మీద నడుస్తున్నప్పుడు ఇయర్ ఫోన్లు వాడే ప్రాణాంతక అలవాటును తక్షణమే మానుకోవాలి. "కాస్త ఆలోచించండి, బాధ్యతగా మెలగండి, నిండు ప్రాణాలను నిర్లక్ష్యానికి బలివ్వకండి, మీ రాక కోసం వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్న మీ కుటుంబాన్ని గుర్తుంచుకోండి"

ఇయర్‌ఫోన్స్ వాడటం వల్ల కొన్ని నష్టాలు ఉన్నాయి. ముఖ్యంగా ఎక్కువ సేపు, ఎక్కువ సౌండ్‌తో వాడితే ఆరోగ్య సమస్యలు రావచ్చు.

1. వినికిడి శక్తి తగ్గడం

ఎక్కువ వాల్యూమ్‌తో పాటలు వినడం వల్ల చెవిలోని సున్నితమైన కణాలు దెబ్బతిని వినికిడి శక్తి శాశ్వతంగా తగ్గవచ్చు.

చెవుల్లో నొప్పి, శబ్దాలు

చెవిలో నొప్పి, మోత మోగినట్లు అనిపించడం రావచ్చు.

చెవిలో ఇన్ఫెక్షన్

ఇయర్‌ఫోన్స్ శుభ్రంగా ఉంచకపోతే, ముఖ్యంగా చెమట లేదా తేమ ఉన్నప్పుడు, ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం పెరుగుతుంది.

తలనొప్పి, అసౌకర్యం

ఎక్కువసేపు వాడితే కొంతమందికి తలనొప్పి లేదా చెవుల్లో ఒత్తిడి అనిపించవచ్చు.

- **తక్కువ వాల్యూమ్‌లోనే వినండి. సాధ్యమైనంత వరకు పరికరంలోని వాల్యూమ్‌ను 60% కంటే తక్కువగా ఉంచండి.**
- **మధ్యలో విరామం తీసుకోండి. గంట పూర్తయ్యేలోపు కొద్దిసేపు ఇయర్‌ఫోన్స్ తీసేయండి.**
- **శుభ్రంగా ఉంచండి. ఇయర్‌ఫోన్స్‌ను క్రమం తప్పకుండా శుభ్రం చేయండి: ఇతరులతో పంచుకోకండి.**
- **నొప్పి ఉంటే వాడకండి. చెవిలో దురద, నొప్పి లేదా మోత మోగడం ఉంటే విరామం తీసుకోండి.**

కామిడి సతీష్ రెడ్డి
జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా
9848445134

జిల్లా కలెక్టర్‌కు ఆస్రా ప్రతినిధుల వినతి



జోగులాంబ గద్వాల జోర్దార్ ప్రతినిధి:గద్వాల: పాఠశాలల పరిసరాల్లో అనారోగ్యకర ఆహార పదార్థాల విక్రయాలను నియంత్రించేందుకు అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ఆస్రా ప్రతినిధులు కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.పాఠశాలలకు యాభై మీటర్ల పరిధిలోని దుకాణాల్లో విక్రయించే చిప్స్, కుర్‌కురే తదితర అనారోగ్యకర ఆహార పదార్థాల విక్రయాలపై నిబంధనల ప్రకారం పర్యవేక్షణ చేపట్టాలని ఆస్రా జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు రంగు భరత్, ఉపాధ్యక్షుడు కె. జగదీష్ విజ్ఞప్తి చేశారు.ఈ అంశానికి సంబంధించి జిల్లా కలెక్టర్ సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వులు లేదా అధికారిక సమాచార పత్రాన్ని జిల్లా విద్యాశాఖాధికారికి పంపించిన నేపథ్యంలో, ఆదేశాలను సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. జిల్లా విద్యా శాఖ, ఆహార భద్రతా శాఖ అధికారులు సమన్వయంతో తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వారికి ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించాలని, పాఠశాలల పరిసరాల్లో సురక్షితమైన ఆహార వాతావరణాన్ని కల్పించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆస్రా ప్రతినిధులు కోరారు.

కూటమి ప్రభుత్వం నీ గెలిపించాలి



- ప్రతీ గృహములో తెదేపా సంక్షేమ, అభివృద్ధి బీజాలు
- కూటమి శ్రేణుల గెలుపుకి ప్రతీ కార్యకర్త పనిచేయాలి
- దేవీపట్నం మండలంలో విస్తృత ప్రచారం చేసిన ఎమ్మెల్యే
- పాల్గొన్న స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు కుడుపూడి సత్తిబాబు, మాజీ ఎమ్మెల్యేలు చిన్నం బాబురమేష్,సీతంశెట్టి వెంకటేశ్వరరావులు



ఏపీ స్టేట్ జోర్దార్ బ్యూరో న్యూస్ చింతూరు: తెలుగుదేశం పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ అభివృద్ధి బీజాలు ప్రతీ గృహంలో ఉన్నాయని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. దేవీపట్నం మండలంలో ఆమె జనసేన జడ్పీటీసీ అభ్యర్థి చారపు వెంకట రాయుడు మరియు ఎంపీటీసీ అభ్యర్థుల గెలుపు కొరకు మండల పార్టీ అధ్యక్షులు గోళ్ళ చంటి బాబు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఆమెకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాజీ ఎమ్మెల్యేలు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబురమేష్ ల సౌజన్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్రాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి హయాంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పై వివరించారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీలు చెప్పాం.. చేస్తున్నాం..అనే కోణంలో విస్తృత ప్రచారం చేశారు. ఇంకా చేయాల్సిన హామీలన్నీ క్రమం తప్పకుండా అమలు చేసే సమర్థ ప్రభుత్వం తమదే అన్నారు. స్థానిక ఎన్నికల్లో జెడ్పీటీసీ అభ్యర్థిగా చారపు వెంకట రాయుడిని, వీఓఆ అభ్యర్థులను ఆశీర్వదించా లని ఓటర్లను అభ్యర్థించారు.

కేశవరపు చిన్ని మృతి అత్యంత బాధాకరం

తెదేపా సీనియర్ కార్యకర్త కేశవరపు చిన్ని మృతి అత్యంత బాధాకరమని రాష్ట్ర శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. దేవీపట్నం మండలంలో పర్యటించిన ఆమె గురువారం మంటూరు ఆర్ ఉ ఆర్ కాలనీలో నిర్వహించిన కేశవరపు చిన్ని సంస్మరణ సభ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆమె కేశవరపు చిన్ని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె పార్టీకి చేసిన సేవలపై గ్రామస్తులతో చర్చించారు. ఆమె కుమారుడు కేశవరపు పండు అనే చంద్రకుమార్ చేస్తున్న సేవలను కొనియాడారు. ఆమె లేని లోటుపై కన్నీరు పెట్టుకున్నారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని నింపారు. ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఆమె మృతి కేవలం కుటుంబంతో పాటూ తెలుగుదేశం పార్టీకి కూడా తీరని లోటే అని పేర్కొన్నారు.

కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు కుడుపూడి సత్తిబాబు, మాజీ ఎమ్మెల్యేలు చిన్నం బాబురమేష్, సీతంశెట్టి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు , సొసైటీ అధ్యక్షులు మాగపు బాబురావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మరిసెట్ల వెంకటేశ్వర రావు, AMC డైరెక్టర్ జొన్నల రాంబాబు, తెదేపా నాయకులు తైలం గంగాధరం, కీర్తి గంగరాజు, కూటమి శ్రేణులు అధిక సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

నరకాసుర వధ కార్యక్రమానికి
పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



- అధికారులు, కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, జోర్దార్ ప్రతినిధి)దీపావళి పండుగ సందర్భంగా నవంబర్ 6, 2026న వరంగల్‌లోని ఉర్సు రంగలీల మైదానంలో నిర్వహించనున్న నరకాసుర వధ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.

గురువారం జిల్లా కలెక్టరేట్‌లో నరకాసుర వధ కార్యక్రమ నిర్వహణపై వివిధ శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు, వివిధ శాఖల మధ్య సమన్వయం, ప్రజలకు కల్పించాల్సిన సౌకర్యాలు, భద్రతా చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు తగిన సౌకర్యాలు కల్పించడంతోపాటు శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అగ్నిప్రమాదాలు, ఇతర అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.

వివిధ శాఖల అధికారులు, నరకాసుర వధ ఉత్సవ కమిటీ సభ్యులు పరస్పర సమన్వయంతో పనిచేసి, కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు.ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ కవిత, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, డీఆర్వో విజయలక్ష్మి, వరంగల్ ఆర్డీవో సుమ, ఆర్‌అండ్‌బీ ఈఈ రాజేందర్, డీఎంహెచ్‌వో రాజిరెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, నరకాసుర వధ ఉత్సవ కమిటీ అధ్యక్షులు, మారుపల్లి రవి,ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల రవి, కోశాధికారి మారుపల్ల గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

మాదిగ హక్కుల దండోరా భూపాలపల్లి జిల్లా
అధ్యక్షుడిగా ఎలుకటి రాజయ్య మాదిగ



భూపాలపల్లి జోర్దార్ ప్రతినిధి:మాదిగ హక్కుల దండోరా భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా ఎలుకటి రాజయ్య మాదిగ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొంగరి శంకర్ మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కొంగరి శంకర్ మాదిగ మాట్లాడుతూ.. మాదిగ హక్కుల దండోరా సంఘం ఆశయాలు, సిద్ధాంతాలతో పాటు మాదిగ హక్కుల సాధన పట్ల నిబద్ధతతో పనిచేయాలని రాజయ్య మాదిగకు సూచించారు. జిల్లాలో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ, మాదిగ హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. నూతన జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ఎలుకటి రాజయ్య మాదిగ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న రాష్ట్ర అధ్యక్షులు కొంగరి శంకర్ మాదిగతో పాటు రాష్ట్ర కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మాదిగ హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని, సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

మండలంలో ముమ్మరంగా సామాజిక తనిఖీలు



హుజూరాబాద్, జోర్దార్ ప్రతినిధి:హుజూరాబాద్ మండల పరిధిలోని 20 గ్రామ పంచాయతీల్లో జరిగిన వివిజి రాంజీ పనులపై 17వ విడత సామాజిక తనిఖీలు (సోషల్ ఆడిట్) చురుకుగా సాగుతున్నాయని మండల పరిషత్ ఇంచార్జీ ఎంపీడీవో అనుమాండ్ల వేణుగోపాల్ తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... గత ఏడాది ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఈ ఏడాది మార్చి 31 వరకు ఆయా గ్రామాల్లో చేపట్టిన పనులకు సంబంధించిన రికార్డులను, క్షేత్రస్థాయిలో వాటి పురోగతిని అధికారులు నిశితంగా పరిశీలిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అక్టోబర్ 27న ప్రారంభమైన ఈ తనిఖీల ప్రక్రియ నవంబర్ 5వ తేదీ వరకు నిరంతరాయంగా కొనసాగుతుందన్నారు. గ్రామాల వారీగా తనిఖీలు పూర్తయిన అనంతరం, నవంబర్ 6న హుజూరాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి 'ప్రజా వేదిక' (పబ్లిక్ హియరింగ్) నిర్వహిస్తామని ఎంపీడీవో స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండలం వ్యాప్తంగా జరిగిన పనుల వివరాలను, ఆడిట్ నివేదికలను సమగ్రంగా పరిశీలిస్తామని ఆయన వెల్లడించారు.

పంట మార్పిడితోనే రైతులకు మేలు!

- ఆయిల్‌ఫామ్, ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలి
- రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి.. సమగ్ర ప్రణాళిక రూపొందించాలి
- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా





(వీణవంక జోర్దార్ ప్రతినిధి) ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు పంట మార్పిడిపై దృష్టి సారించాలని, దీర్ఘకాలిక ప్రయోజనాలు అందించే ఆయిల్‌ఫామ్ సాగును ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో నీటి ఎద్దడి నెలకొనే పరిస్థితుల నేపథ్యంలో వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు, కూరగాయలు సాగు చేయడం ద్వారా రైతులు మెరుగైన ఆదాయం పొందవచ్చని తెలిపారు.

వీణవంక మండలంలోని ఘన్ముకుల, పోతిరెడ్డి పల్లి, రెడ్డిపల్లి గ్రామాల్లో ఆయిల్‌ఫామ్, కూరగాయలు సాగు చేస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్న రైతుల పంట పొలాలను గురువారం కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఆయిల్‌ఫామ్ రైతులు గుడిపాటి శివారెడ్డి, మాడ సమ్మిరెడ్డి, కూరగాయల రైతు కారుపాకల శ్రీనివాస్‌తో మాట్లాడి సాగు విధానాలు, విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల వినియోగం, బిందు సేద్యం, మార్కెటింగ్, పెట్టుబడి వ్యయం, ప్రభుత్వ రాయితీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. తక్కువ నీటితో సాగు చేస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్న రైతులను అభినందించారు.

ఆయిల్‌ఫామ్ సాగుతో దీర్ఘకాలిక ప్రయోజనాలు

ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లాలని కలెక్టర్ సూచించారు. నీటి లభ్యతను బట్టి కూరగాయలు, పప్పుధాన్యాలు, నూనె గింజల వంటి ఆరుతడి పంటలు సాగు చేసి లాభాలు పొందవచ్చన్నారు. దీర్ఘకాలిక ప్రయోజనాలను అందించే ఆయిల్‌ఫామ్ సాగుపై రైతులు ఆసక్తి చూపాలని పేర్కొన్నారు. ఈ దిశగా వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు రైతులను ప్రోత్సహించాలని ఆదేశించారు.

పంట మార్పిడిపై సమగ్ర ప్రణాళిక

ఇప్పటికే ఆయిల్‌ఫామ్ సాగు చేస్తూ లాభాలు పొందుతున్న రైతుల తోటలను ఇతర రైతులు సందర్శించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మండలాల వారీగా నేల స్వభావం, నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా అనుకూల పంటలను గుర్తించి సమగ్ర ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. సర్పంచుల ఆధ్వర్యంలో గ్రామాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, పంట మార్పిడి ప్రాధాన్యతను వివరించే కరపత్రాలను రైతులకు పంపిణీ చేయాలని తెలిపారు.

స్థానిక రైతులకు మార్కెటింగ్ అవకాశాలు


ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలకు అవసరమైన కూరగాయలను స్థానిక రైతుల నుంచి కొనుగోలు చేసే అంశంపై సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. తద్వారా రైతులకు మార్కెటింగ్ అవకాశాలు పెరిగి, వారి ఆదాయానికి భరోసా లభించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

ఈ పర్యటనలో హుజూరాబాద్ ఆర్డీవో జలకం మారి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్‌రెడ్డి, ఆయిల్‌ఫెడ్ డీఎం రోహిత్, ఏడీఏ సునీత, ఉద్యానవన అధికారి మధులిక, మండల వ్యవసాయ అధికారి భూమిరెడ్డి, తహసీల్దార్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మంథనికి దత్త పీఠాధిపతుల రాక

ఆధ్యాత్మిక వేడుకను విజయవంతం చేయాలి

- నవంబర్ 1న ధన్వాడ, మంథనిలో గణపతి సచ్చిదానంద స్వామీజీ పర్యటన
- రామగిరి నుంచి కాంగ్రెస్ శ్రేణులకు తొట్ల తిరుపతి యాదవ్ పిలుపు



రామగిరి, జోర్దార్ ప్రతినిధి:మంథని నియోజకవర్గంలో అభివృద్ధితోపాటు ఆధ్యాత్మిక వైభవానికి ప్రాధాన్యం కల్పిస్తూ, అవధూత దత్త పీఠాధిపతులు పరమపూజ్య శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ పర్యటనను చారిత్రాత్మకంగా నిర్వహించాలని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక ఆహ్వానం మేరకు స్వామీజీ నవంబర్ 1న నియోజకవర్గానికి విచ్చేయనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రామగిరి మండలం బేగంపేట ఎక్స్‌రోడ్డులోని మంథని బ్లాక్ కాంగ్రెస్ కార్యాలయంలో తొట్ల తిరుపతి యాదవ్ అధ్యక్షతన గురువారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామీజీ పర్యటనకు సంబంధించిన ప్రచార పోస్టర్‌ను పార్టీ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు.

ఆధ్యాత్మిక శోభను చాటేలా ఏర్పాట్లు

ఈ సందర్భంగా తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ, భారతీయ సనాతన ధర్మ పరిరక్షణకు, ఆధ్యాత్మిక సందేశ ప్రచారానికి విశేష కృషి చేస్తున్న గణపతి సచ్చిదానంద స్వామీజీ రాక మంథని ప్రాంత ప్రజలకు విశేష సందర్భమని పేర్కొన్నారు. నవంబర్ 1న ఉదయం 9 గంటలకు ధన్వాడలో, మధ్యాహ్నం 2 గంటలకు మంథనిలోని శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయాలను స్వామీజీ దర్శించుకుని భక్తులకు అనుగ్రహభాషణం చేయనున్నట్లు తెలిపారు.స్వామీజీ ఆశీస్సులతో నియోజకవర్గంలో ప్రజలందరికీ శాంతి, సంతోషాలు కలగాలని, రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, యువతకు ఉజ్వల భవిష్యత్తు లభించాలని ఆకాంక్షించారు.

ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగాలి

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు నాయకత్వంలో మంథని నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి జరుగుతోందని తొట్ల తిరుపతి యాదవ్ పేర్కొన్నారు.ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంతోపాటు, గ్రామస్థాయిలో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు.భారీగా పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు

ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు ఎల్లే రామ్మూర్తి, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి రొడ్డ బాపన్న పటేల్, మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, రామగిరి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండె పోషం, బీసీ సెల్ అధ్యక్షుడు బండారి సదానందం, లద్నాపూర్ సర్పంచ్ వనం రామచంద్రరావు, పన్నూరు సర్పంచ్ చిందం మహేష్, సుందిళ్ల సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి, రాజాపూర్ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య, ఆదివారంపేట సర్పంచ్ ఇల్లందుల సంజీవ్, లొంకకేసారం సర్పంచ్ వీరగోని రమాదేవి శ్రీనివాస్, నవాబుపేట సర్పంచ్ రొడ్డ మౌనిక కుమార్, ముస్త్యాల సర్పంచ్ సుంకరి మహేందర్, చందనాపూర్ సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

అలాగే మాజీ సర్పంచులు తీగల సమ్మయ్య, ఎరుకల ఓదెలు, కాజీపేట ఓదెలు, బీవీ స్వామి గౌడ్, మాజీ ఎంపీ టీసీలు కన్నూరి నర్సింగం, బత్తిని శ్రీనివాస్,

వీరగోని లక్ష్మణ్, కొప్పుల గణపతి, వివిధ గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు, రామగిరి మండల ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

పేదలకు భరోసా

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ!

- 6వ వార్డులో కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత - నరేష్ ఆధ్వర్యంలో కార్డుల పంపిణీ



(జమ్మికుంట జోర్దార్ ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల్లో భాగంగా హౌసింగ్ బోర్డు కాలనీలోని 6వ వార్డులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత నరేష్ ఆధ్వర్యంలో రేషన్ డీలర్ వెంకటేశ్వర్లు వద్ద వార్డు ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.

పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత సమర్థవంతంగా అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపట్టిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ వెంకటేశ్వర్లు, ఆర్పీ లత, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ విద్యార్థుల నైపుణ్యాలకు దిక్సూచి!

- వాగ్దేవి అధ్యాపకురాలు డా. కరుణశ్రీ రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించిన చైర్మన్ దేవేందర్ రెడ్డి



(వరంగల్, జోర్దార్ ప్రతినిధి)విద్యార్థుల్లో ఆంగ్ల భాషా పరిజ్ఞానం, భావ వ్యక్తీకరణ నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాల ఆంగ్ల విభాగం సహాయ ఆచార్యురాలు డా. కేడల కరుణశ్రీ రచించిన 'ఇంజినీరింగ్ కమ్యూనికేషన్ అండ్ లాంగ్వేజ్ స్కిల్స్' పుస్తకాన్ని వాగ్దేవి కళాశాలల చైర్మన్ డా. సీహెచ్ దేవేందర్ రెడ్డి ఆవిష్కరించారు. బొల్లికుంటలోని వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలో ఈ కార్యక్రమం జరిగింది.

విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం

ఇంజినీరింగ్ విద్యార్థులు ఆంగ్లంలో సమర్థవంతంగా మాట్లాడటం, తమ ఆలోచనలను స్పష్టంగా వ్యక్తపరచడం, సమూహ చర్చల్లో పాల్గొనడం, ఉద్యోగ ఇంటర్వ్యూలను ఎదుర్కోవడం, విషయాలను వివరించడం వంటి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునేందుకు ఈ పుస్తకం దోహదపడనుంది. విద్యార్థుల భాషా పరిజ్ఞానాన్ని మెరుగుపరచడంతో పాటు వృత్తిపరమైన అవకాశాలను అందిపుచ్చుకునేందుకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడంలో ఇది తోడ్పడుతుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.

కరుణశ్రీకి చైర్మన్ అభినందనలు

అధ్యాపక వృత్తిలో కొనసాగుతూ, కుటుంబ బాధ్యతలను నిర్వహిస్తూనే విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాన్ని రచించిన డా. కరుణశ్రీని చైర్మన్ డా. దేవేందర్ రెడ్డి అభినందించారు. విద్యారంగానికి మరింత సేవలందించేలా భవిష్యత్తులోనూ విద్యా, పరిశోధనా రంగాలకు సంబంధించిన మరిన్ని రచనలు చేయాలని ఆకాంక్షించారు.

కుటుంబ సభ్యుల సమక్షంలో ఆనందం

ఈ కార్యక్రమంలో డా. కరుణశ్రీ తండ్రి, ఖిలా వరంగల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు కేడల జనార్దన్, తల్లి, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ, భర్త, వరంగల్ తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నగర అధ్యక్షుడు శంకేసి రాజేష్ పాల్గొన్నారు. తన తల్లిదండ్రులు, భర్త సమక్షంలో పుస్తకాన్ని ఆవిష్కరించుకోవడం ఎంతో ఆనందంగా, గర్వంగా ఉందని డా. కరుణశ్రీ తెలిపారు.డా. కరుణశ్రీ రచించిన ఈ పుస్తకం అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి అంతర్జాల విక్రయ వేదికల్లో అందుబాటులో ఉంది. విద్యార్థుల భాషా నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసం, ఉద్యోగ అవకాశాలకు అవసరమైన భావ వ్యక్తీకరణ సామర్థ్యాలను పెంపొందించడంలో ఈ పుస్తకం ప్రయోజనకరంగా నిలవనుంది.

ప్రభుత్వ ఉపాధ్యాయ కళాశాలలలో రెగ్యులర్ ఉపాధ్యాయులు ఏరి ?

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయ కళాశాలలలో రెగ్యులర్ ఉపాధ్యాయులు లేక కాంట్రాక్టు ఉపాధ్యాయుల చేత ఉపాధ్యాయ శిక్షణలు పూర్తి చేస్తున్నారు.ప్రాథమిక పాఠశాల లలో ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు విద్యార్థులకు బోధించడానికి ఉపాధ్యాయులుగా చేరడానికి ఇంటర్మీడియట్ (తత్సామాన) పూర్తి చేసిన తర్వాత డి.ఎడ్ (డిప్లొమా ఇన్ ఎడ్యుకేషన్) పూర్తి చేసి ఉండాలి.ఎస్జీటీ లుగా ఎంపిక చేస్తారు. ఉన్నత పాఠశాలలలో ఆరు నుంచి పదవ తరగతి వరకు బోధించడానికి డిగ్రీ (బి.ఏ,బి.కాం,బి.ఎస్సీ,బి.టెక్ తాత్సమాన విద్యార్హతల) తర్వాత బి.ఎడ్ (బ్యాచిలర్ ఇన్ ఎడ్యుకేషన్) పూర్తి చేసిన తర్వాత స్కూల్ అసిస్టెంట్ గా నియమిస్తారు. తెలుగు, హిందీ, ఉర్దూ,కన్నడ, మరాఠీ మిగతా దేశీయ భాషలు బోధించడానికి డిగ్రీ తర్వాత ఆయా భాషల పండిత శిక్షణ లేదా బి.ఎడ్ లో రెండవ మెథడాలజీ దేశీయ భాషలు (తెలుగు, హిందీ, ఉర్దూ, కన్నడ, మరాఠీ మిగతా దేశీయ భాషలు) పూర్తి చేసి ఉండాలి.

ఉపాధ్యాయ శిక్షణ డి.ఎడ్,బి.ఎడ్,పండిత శిక్షణ పూర్తి చేసిన తర్వాత టీచర్స్ ఎలిజిబుల్ టెస్ట్ (టెట్) ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు గా చేరడానికి పేపర్ 1, ఉన్నత పాఠశాలలలో ఉపాధ్యాయులుగా చేరడానికి పేపర్ 2 ఉత్తీర్ణత సాధించిన తర్వాత డి.ఎస్సీ పరీక్ష ను నిర్వహించి అందులో మెరిట్ ఆధారంగా ఎంపిక చేస్తారు. ఉపాధ్యాయ శిక్షణ కోసం డి.ఎడ్ కళాశాలలు, బి.ఎడ్ కళాశాల లు,ఐసిఎస్ఈ కళాశాలలు ఉన్నాయి.గత రెండు దశాబ్దాలకు పైగా ఉపన్యాసకుల (లెక్చరర్) పోస్టులు, ఆచార్యుల (ప్రొఫెసర్) పోస్టులు భర్తీ చేయక పోవడం వల్ల ఉన్న ఉపన్యాసకులు, ఆచార్యులు పదవీ విరమణ చేయడం వల్ల 95 శాతానికి పైగా ఖాళీలు ఉన్నాయి. ఉపాధ్యాయ శిక్షణ కళాశాల లలో ఉపాధ్యాయులు లేక పోవడం వల్ల శిక్షణ నామమాత్రంగా జరిగి ఉత్తీర్ణత సాధిస్తున్నారు.శిక్షణ పూర్తి చేయని ఛాత్రోపాధ్యాయులు తరగతి గదుల్లోకి వెళ్లగానే అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి కోట్ల రూపాయల నిధులను మంజూరు చేస్తుంది.ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలలో ఉపాధ్యాయులను నియమించకుండా ఎన్ని కోట్ల రూపాయలను ఖర్చు చేసిన బూడిదలో పోసిన పన్నీరు గా మారుతుంది. పుండు ఒక దగ్గర ఉంటే మందు ఒక దగ్గర పెట్టి నట్లు ఉంది అన్న సామెతగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరు ఉంది.

ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇచ్చేదెప్పుడు?

తెలంగాణ రాష్ట్రం లోని ప్రాథమిక పాఠశాలలలో పనిచేస్తున్న ఎస్జీటీ ఉపాధ్యాయులకు పదోన్నతులు లేక ఇరవై ఐదు, ఇరవై ఆరు సంవత్సరాలు గడిచినా పదోన్నతులు లేవు.ఎస్జీటీ లుగా ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించి ఎస్జీటీ లు గానే పదవీ విరమణ చేస్తున్నారు.మనదేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీం కోర్టు ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి కనీసం మూడు సార్లు పదోన్నతులు ఇవ్వాలనే నిబంధనలు ఉన్నాయి.ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలలలో పనిచేస్తున్న ఎస్జీటీ ఉపాధ్యాయులకు మాత్రం పూర్తి సర్వీస్ కాలంలో ఒక్క పదోన్నతికి నోచుకోకపోవడం ఆందోళన కరమైన విషయం.ఎస్సీ, ఎస్టీ,బి.సి లకు రిజర్వేషన్లు ఉన్నప్పటికీ ఎస్జీటీ ఉపాధ్యాయులకు మాత్రం పదోన్నతులు రావడం లేదు.

విద్యా వ్యవస్థలో విచిత్ర మైన పరిస్థితి:-విద్యావ్యవస్థలో టీచింగ్, నాన్ టీచింగ్ అని రెండు వ్యవస్థలు ఉన్నాయి.టీచింగ్ (ఉపాధ్యాయులు) ఎలాంటి పదోన్నతులకు నోచుకోకుండా ఉంటే నాన్ టీచింగ్ వాళ్ళు జూనియర్ అసిస్టెంట్ గా విద్యా వ్యవస్థ లో కారుణ్య నియామకాల ద్వారా లేదా నేరుగా ఎంపికైన సూపరింటెండెంట్, అసిస్టెంట్ డైరెక్టర్, డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ (డి.ఈ.ఓ) గా పదోన్నతులు పొందుతున్నారు.తమ కళ్ళ ముందు జూనియర్ అసిస్టెంట్ గా చేరిన వారు అనేక పదోన్నతులు పొందుతుంటే ఉపాధ్యాయులు మాత్రం ఏ పోస్టులో ఎంపికైతే అదే పోస్ట్ లో పదవీ విరమణ చేయడం శోచనీయం.

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ కళాశాలలలో పదోన్నతులు ఇవ్వాలి:- ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లోనూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర లోనూ ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలలో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు 66.6 శాతం పదోన్నతులు పద్ధతి లో ఎంపిక చేయాలని 33.3 శాతం నేరుగా ఎంపిక చేయాలనే నిబంధనలు ఉన్నాయి.అనేక మంది ఉపాధ్యాయులు ఎం.ఎడ్, పిహెచ్.డి. స్లెట్,నెట్,జె.ఆర్.ఎఫ్,ఇంకా మూడు, నాలుగు పి.జి.లు విద్యా శాఖ అనుమతి తీసుకొని పూర్తి చేసి పదోన్నతుల కోసం ఎదురు చూస్తున్నారు.గత రెండు, మూడు దశాబ్దాల నుండి ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలలో ఉపాధ్యాయులు లేక కాంట్రాక్టు ఉపాధ్యాయుల చేత బోధించడం వలన పదోన్నతులు వస్తాయని ఎదురు చూసిన ప్రతిభ కలిగిన అత్యున్నత డిగ్రీ లు,పి.జి లు చేసిన వారు ఎలాంటి పదోన్నతులకు నోచుకోకుండా పదవీ విరమణ చేస్తున్నారు.ఎంతో కష్టపడి ఎంతో ప్రతిభ కలిగిన ఇన్ సర్వీస్ ఉపాధ్యాయల ప్రతిభ బూడిదలో పోసిన పన్నీరు గా మారుతుంది.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో పది సంవత్సరాలు ఎలాంటి పదోన్నతులకు నోచుకోకుండా ఉన్న ఉపాధ్యాయులు, భాష పండితులకు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా రేవంత్ సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత పదోన్నతులు కల్పించారు. తెలంగాణ రాష్ట్రం లోని విద్యాశాఖ ను ఎవరికి కేటాయించకుండా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు స్వయంగా పర్యవేక్షించడంతో విద్యా వ్యవస్థ లో రెండు,మూడు దశాబ్దాల నుండి సర్వీస్ రూల్స్ పేరుతో ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలలో ఉపాధ్యాయులను నియమించకుండా నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కారు డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా ఉపాధ్యాయ శిక్షణ కళాశాల లలో 33.3 శాతం భర్తీ ప్రక్రియకు నోటిఫికేషన్ జారీ చేశారు.నవంబర్ లో ఉపాధ్యాయ శిక్షణ కళాశాల లలో డైట్,బి.హెడ్,ఐసిఎస్ఈ, తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ (ఎస్సీ ఈఆర్టీ), డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ (డిప్యూటీ ఈ.వో) పరీక్ష ను నిర్వహించి డిసెంబర్‌లో భర్తీ చేయనున్నారు.డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా 33.3 శాతం భర్తీ చేస్తే 66.6 శాతం ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు అర్హత సీనియారిటీ కలిగిన ఉపాధ్యాయుల పరిస్థితి ఏమిటి అని ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు ప్రశ్నిస్తున్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లేదా తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ సంబంధిత అధికారులు ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో ఉపాధ్యాయులుగా పదోన్నతులు కల్పించాలని కోరుతున్నారు.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల చేత తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలలో ఉపన్యాసకులు, ఆచార్యుల పోస్టులను భర్తీ చేస్తారనే ఆశాభావంతో ఎదురు చూస్తున్నారు.



డాక్టర్.ఎస్. విజయ భాస్కర్,
ప్రధాన కార్యదర్శి,
తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్
(టి.ఆర్.టి.ఎఫ్)
హైదరాబాద్ జిల్లా,
సైదాబాద్, హైదరాబాద్.
9290826988

సొంత వాహనంతో ప్రభుత్వ వాహన భత్యానికి ఎసరు!

- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఓ వ్యవసాయ అధికారి వ్యవహారంపై అనుమానాలు

(ఆదిలాబాద్ జోర్దార్ ప్రతినిధి) ప్రభుత్వ నిధుల వినియోగంపై మరోసారి చర్చ మొదలైంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వ్యవసాయ శాఖకు చెందిన ఓ అధికారి వాహన భత్యం వ్యవహారం అనుమానాలకు తావిస్తున్నట్లు సమాచారం.

సొంత వాహనాన్ని వినియోగిస్తూ ప్రభుత్వ వాహన సదుపాయం లేదా అద్దె భత్యం పొందుతున్నారా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

ప్రభుత్వ శాఖల్లో క్షేత్రస్థాయి పర్యటనలు, అధికారిక విధుల నిర్వహణ కోసం వాహన సదుపాయాలు కల్పిస్తుంటారు.

ఇందుకోసం ప్రభుత్వం నిబంధనల ప్రకారం అద్దె లేదా ఇతర ప్రయాణ భత్యాలను చెల్లిస్తుంది. అయితే, వాహన వినియోగం, అద్దె బిల్లులు, చెల్లింపులకు సంబంధించిన వివరాల్లో పారదర్శకత లేకపోతే ప్రభుత్వ ఖజానాపై అదనపు భారం పడే అవకాశం ఉంది.

ఈ నేపథ్యంలో సంబంధిత అధికారి వాహన వినియోగానికి సంబంధించిన రికార్డులు, అద్దె బిల్లులు, చెల్లింపుల వివరాలను పరిశీలించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే చెల్లింపులు జరిగాయా? సొంత వాహనం వినియోగం, ప్రభుత్వ నిధుల నుంచి పొందిన భత్యానికి మధ్య ఏమైనా వ్యత్యాసం ఉందా? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.

సంబంధిత శాఖ ఉన్నతాధికారులు సమగ్రంగా విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని,

నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు జరిగినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థుల్లో నైతిక విలువల పెంపునకు ఎన్‌టీపీసీ పోటీలు





- చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విజేతలకు సత్కారం

చిరాగుండం, జోర్దార్ ప్రతినిధి:విద్యార్థుల్లో నిజాయితీ, పారదర్శకత, నైతిక విలువలు, అవినీతి నిరోధక స్పృహను పెంపొందించేందుకు ఎన్‌టీపీసీ రామగుండం ఆధ్వర్యంలో వివిధ పోటీలు నిర్వహించారు. ముందస్తు అప్రమత్తత అవగాహన కార్యక్రమం--2026లో భాగంగా రామగుండం ఎన్‌టీపీసీ ప్రాంగణంలోని కేంద్రీయ విద్యాలయం, సెయింట్ క్లేర్ పాఠశాల, చిన్మయ పాఠశాలల్లో చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు.ముందస్తు అప్రమత్తత, నిజాయితీ, పారదర్శకత, నైతిక ప్రవర్తన వంటి అంశాలపై నిర్వహించిన ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రోజువారీ జీవితంలో నిజాయితీగా వ్యవహరించడం, బాధ్యతాయుతంగా మెలగడం, అవినీతికి దూరంగా ఉండటం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం విజిలెన్స్ విభాగం సహాయ జనరల్ మేనేజర్ రాజిత్ కుమార్ గుండా మార్గదర్శకత్వంలో జరిగింది.

విజేతలకు అభినందనలు.. నిజాయితీపై ప్రతిజ్ఞ

పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను బహుమతులు, ప్రశంసలతో అభినందించారు. అనంతరం ముందస్తు అప్రమత్తత అవగాహన కార్యక్రమం ప్రాధాన్యాన్ని వివరిస్తూ ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమాజంలో నైతిక విలువలను కాపాడటంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థులు, పాల్గొన్నవారితో నిజాయితీ ప్రతిజ్ఞ చేయించారు.

నిజాయితీ, పారదర్శకత, నిబద్ధత తో వ్యవహరిస్తూ అవినీతి రహిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.విద్యార్థి దశ నుంచే నైతిక విలువలను అలవర్చుకోవడం ద్వారా బాధ్యతాయుత పౌరులుగా ఎదగవచ్చని, ఇలాంటి కార్యక్రమాలు యువతలో అవినీతి నిరోధక స్పృహను పెంపొందించేందుకు దోహదపడతాయని ఎన్‌టీపీసీ రామగుండం ప్రతినిధులు పేర్కొన్నారు.

పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన అవినీతి రహిత సమాజ నిర్మాణమే ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని తెలిపారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

- జిల్లాలో గుర్తించిన 20 బ్లాక్ స్పాట్లపై యాక్షన్ ప్లాన్ రూపొందించాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

(వరంగల్ జోర్దార్ ప్రతినిధి)జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో అవసరమైన సదుపాయాలు కల్పించి ప్రమాదాల సంఖ్యను తగ్గించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు.

గురువారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశంలో జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 20 బ్లాక్ స్పాట్లను గుర్తించామని, వాటిలో 17 జాతీయ రహదారులపై ఉన్నట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో ప్రమాదాలకు గల కారణాలను క్షేత్రస్థాయిలో విశ్లేషించి, ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలతో సమగ్ర యాక్షన్ ప్లాన్ రూపొందించి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

ఎంజీఎం నుంచి వెంకట్రామ జంక్షన్ వరకు దెబ్బతిన్న రహదారిని పునరుద్ధరించాలి

ఎంజీఎం నుంచి వెంకట్రామ జంక్షన్ వరకు మెగా ఇంజనీరింగ్ సంస్థ చేపట్టిన పైప్‌లైన్ నిర్మాణ పనుల వల్ల దెబ్బతిన్న రహదారిని తిరిగి యథాస్థితికి తీసుకురావాలని రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశంలో నిర్ణయించారు. రహదారి దెబ్బతినడం వల్ల వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా, రహదారిని పునరుద్ధరించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.



నర్సంపేటలో ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

నర్సంపేట ప్రాంతంలో సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల మధ్య ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించిన నేపథ్యంలో, ఆయా సమయాల్లో ప్రమాదాలకు గల కారణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని పోలీసు అధికారులకు సూచించారు. ప్రమాదాలకు దారితీస్తున్న పరిస్థితులను గుర్తించి, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

రహదారులపై భారీ వాహనాల పార్కింగ్‌ను నియంత్రించాలి

మద్యం దుకాణాల సమీపంలో భారీ వాహనాలను రహదారులపై పార్కింగ్ చేయడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతున్నట్లు సమావేశంలో కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, రహదారులపై వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడాలని సూచించారు.

రోడ్డు భద్రతా నిబంధనల అమలుపై సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, గుర్తించిన బ్లాక్ స్పాట్ల వద్ద ప్రమాదాల నివారణకు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద స్పష్టం చేశారు.

ఈ రోడ్డు భద్రత కమిటీ సమావేశం లో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్,అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్,ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, నేషనల్ హైవే పిడి భరద్వాజ్,ఆర్ అండ్ బి ఇఇ రాజేందర్, సంబధిత ఏ సి పి లు,ట్రాఫిక్ అధికారులు,మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారు, తదితర రోడ్ భద్రత కమిటీ సభ్యులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

348 మంది విద్యార్థులు.. తరగతులకు వచ్చేది ముగ్గురే!

- భూపాలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పడిపోతున్న హాజరు శాతం
- విద్యార్థులకు కౌన్సెలింగ్ ఏదీ? ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

భూపాలపల్లి, జోర్దార్ ప్రతినిధి:ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. అయితే భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల హాజరు శాతం తగ్గుతోందనే ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయి. కళాశాలలో మొత్తం 348 మంది విద్యార్థులు ఉన్నప్పటికీ, కొన్ని రోజులలో ముగ్గురు మాత్రమే తరగతులకు హాజరవుతున్నారని, మరికొన్ని సందర్భాల్లో ఎనిమిది మందికి మించి రావడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని రోజుల్లో హాజరు పూర్తిగా సున్నాగా నమోదవుతోందన్న విమర్శలు కూడా వ్యక్తమవుతున్నాయి.


విద్యార్థులను తరగతి గదులకు రప్పించేదెవరు?

ఇంటర్మీడియట్ విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంచడం, క్రమం తప్పకుండా తరగతులకు హాజరయ్యేలా ప్రోత్సహించడం, గైర్హాజరవుతున్న విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం కళాశాల యాజమాన్యం బాధ్యత. హాజరు తగ్గుతున్నప్పుడు ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించి విద్యార్థులను తిరిగి తరగతులకు రప్పించాల్సి ఉంటుంది. అయితే భూపాలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ దిశగా తగిన చర్యలు తీసుకోవడం లేదని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.

	ఏద్యార్థులు	
గురువారం	0 / 348	0%
శుక్రవారం	14 / 348	4.02
శనివారం	10 / 348	2.87
సోమవారం	55 / 348	15.8
మంగళవారం	58 / 348	16.6
గురువారం	39 / 348	11.2(

ఇన్‌చార్జి అధికారిపై విమర్శలు

కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్, ఇంటర్మీడియట్ విద్యాధికారి వెంకన్న కళాశాల నిర్వహణపై తగిన శ్రద్ధ చూపడం లేదని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. 348 మంది విద్యార్థులు నమోదై ఉండగా, తరగతులకు హాజరయ్యే వారి సంఖ్య ఇంత తక్కువగా ఉండటానికి కారణాలేమిటి? విద్యార్థుల గైర్హాజరుకు దారితీస్తున్న పరిస్థితులపై అధికారులు సమీక్ష నిర్వహించారా? విద్యార్థుల హాజరు పెంచేందుకు ఎలాంటి చర్యలు చేపట్టారు? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.



సీఎం రేవంత్‌రెడ్డికి ఫిర్యాదు

కళాశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని విద్యార్థి సంఘం నాయకుడు రామకృష్ణ కోరారు. విద్యార్థులకు అవగాహన కల్పించడంలో నిర్లక్ష్యం వహించినట్లు తేలితే సంబంధిత బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. విద్యార్థులందరూ క్రమం తప్పకుండా తరగతులకు హాజరయ్యేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని కోరారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల ప్రవేశాలు మాత్రమే కాకుండా, వారి రోజువారీ హాజరు, విద్యా పురోగతి కూడా కీలకమే. భూపాలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హాజరు పరిస్థితులపై ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, వాస్తవాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

తెలంగాణ ఇంటర్ బోర్డులో ఏం జరుగుతోంది?

- పదోన్నతులు, బదిలీలు, నియామకాలపై సందేహాలు.. పారదర్శకతకు పరీక్ష!
- అధికార వ్యవహారాలపై వెల్లువెత్తుతున్న ఆరోపణలు, ప్రభుత్వం కండ్లు మూసుకున్న వైనం

(హైదరాబాద్: జోర్దార్ ప్రతినిధి)విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే కీలక వ్యవస్థ అయిన తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యాశాఖలో పరిపాలనా వ్యవహారాలు చర్చనీయాంశంగా మారుతున్నాయి. పదోన్నతులు, బదిలీలు, ఉద్యోగుల క్రమబద్ధీకరణ, అధికారుల విధుల నిర్వహణ వంటి అంశాలపై పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టాలంటే ఈ వ్యవహారాలపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

నిబంధనల ప్రకారమే నిర్ణయాలు తీసుకుంటున్నారా?

ప్రభుత్వ శాఖల్లో ప్రతి నియామకం, పదోన్నతి, బదిలీ నిర్దేశిత నిబంధనలు, అర్హతలు, సీనియారిటీ ఆధారంగా జరగాలి. అయితే ఇంటర్మీడియట్ విద్యాశాఖలో కొన్ని పరిపాలనా నిర్ణయాలకు సంబంధించి ప్రశ్నలు తలెత్తుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో సంబంధిత ఉత్తర్వులు, అర్హతల వివరాలు, సీనియారిటీ జాబితాలు, నిర్ణయాలకు సంబంధించిన ఫైళ్లను పరిశీలిస్తే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

అధికార పరిధి ఎవరిది?

ఒక ప్రభుత్వ సంస్థలో వివిధ స్థాయిల్లో పనిచేసే అధికారులకు నిర్దిష్ట విధులు, బాధ్యతలు ఉంటాయి. నిర్ణయాధికారాల విషయంలో స్పష్టత లేకపోతే పరిపాలనలో జాప్యం, సమన్వయ లోపాలు ఏర్పడే ప్రమాదం ఉంది. ఇంటర్ బోర్డులోనూ అధికారుల బాధ్యతలు, నిర్ణయాలు తీసుకునే విధానం, పర్యవేక్షణ వ్యవస్థపై స్పష్టమైన సమాచారం అందుబాటులో ఉండాలని విద్యా రంగ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

ఉద్యోగుల వ్యవహారాల్లో పారదర్శకత అవసరం

పదోన్నతులు, బదిలీలు, క్రమబద్ధీకరణ వంటి అంశాలు ఉద్యోగుల వృత్తి జీవితంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతాయి. అందువల్ల వాటికి సంబంధించిన నిర్ణయాలు నిబంధనలకు అనుగుణంగా, వివక్షకు తావులేకుండా ఉండాలి. ఏదైనా అక్రమం జరిగిందనే ఫిర్యాదు వచ్చినప్పుడు సంబంధిత రికార్డులను పరిశీలించి, వాస్తవాల ఆధారంగా చర్యలు తీసుకోవాలి. ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులకు కూడా తమ వాదన వినిపించే అవకాశం కల్పించాలి.

సమాచార హక్కుతో వాస్తవాలు వెలికితీయవచ్చా?

పరిపాలనా నిర్ణయాలపై సందేహాలు ఉన్నప్పుడు సమాచార హక్కు చట్టం ద్వారా చట్టబద్ధంగా అందుబాటులో ఉన్న వివరాలను కోరవచ్చు. సంబంధిత ఉత్తర్వులు, విధివిధానాలు, సీనియారిటీ జాబితాలు, నియామకాలకు సంబంధించిన రికార్డులు, విచారణ నివేదికలు వంటి సమాచారాన్ని నిబంధనల మేరకు పరిశీలించడం ద్వారా అనుమానాలకు సమాధానాలు లభించవచ్చు.

సమగ్ర విచారణతోనే స్పష్టత

ప్రభుత్వ విద్యా వ్యవస్థలో ప్రజాధనం, ఉద్యోగుల హక్కులు, విద్యార్థుల భవిష్యత్తు పరస్పరం ముడిపడి ఉంటాయి. కాబట్టి ఇంటర్ బోర్డు పరిపాలనపై వస్తున్న ఆరోపణలను సంబంధిత ఉన్నతాధికారులు తేలికగా తీసుకోకూడదు. అవసరమైతే స్వతంత్ర విచారణ చేపట్టి, ఫిర్యాదుల్లోని అంశాలను రికార్డుల ఆధారంగా పరిశీలించాలి. ఆరోపణలు నిర్ధారణ అయితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి; నిరాధారమైనవైతే వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలి.

పారదర్శకత, జవాబుదారీతనం, నిబంధనల అమలు ఈ మూడు సూత్రాలే ప్రభుత్వ విద్యా సంస్థల విశ్వసనీయతకు పునాదులు. తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యాశాఖలోనూ ఈ ప్రమాణాలు అమలవుతున్నాయనే నమ్మకాన్ని కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

రహదారులపై ధాన్యం కుప్పలను పోస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

- అక్రమ ఇసుక రవాణాపై క్రిమినల్ చర్యలు తీసుకుంటాం
- విలేకరుల సమావేశంలో మొగుళ్ళపల్లి ఎస్ఐ ముప్పు సురేష్

జోర్దార్ ప్రతినిధి మొగుళపల్లి:రోడ్డుపై ధాన్యం పోసిన కారణంగా బైకు అదుపుతప్పి ఒక వ్యక్తి తీవ్ర గాయాలపాలై ప్రాణాపాయ స్థితిలో హన్మకొండ లోని శ్రీనివాస ఫినాకిల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సంఘటనను ఎస్ఐ ముప్పు సురేష్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ఎల్లారెడ్డిపల్లి కాలువ సమీపంలో గల ప్రధాన రహదారిపై గిరవేణి కొమురయ్య ధాన్యం కుప్పను ఉంచడంతో అక్టోబర్ 22న రాత్రి సుమారు 9:30 గంటలకు మోటార్ సైకిల్ పై వెళ్తున్న బాషిక మహేందర్ ప్రమాదానికి గురై తలకు, చెంపకు, కంటికి తీవ్ర గాయాల పాలు కావడంతో ఆయనను హన్మకొండలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా విషమ పరిస్థితిలో చికిత్స పొందుతున్నాడని తెలిపారు. బాధితుడు భార్య మమత ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి చట్టపరమైన చర్యలను చేపట్టామన్నారు. అదేవిధంగా గురువారం మండలంలోని మొగుళ్లపల్లి-ముల్కలపల్లి గ్రామాల మధ్యన గల బ్రిడ్జి వద్ద, రంగాపూర్ బస్ స్టాప్ వద్ద, పాత ఇస్సిపేట చర్చి వద్ద తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తుండగా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 3 ట్రాక్టర్లను గుర్తించి, తనిఖీ చేయగా..పోతుగల్ వాగు, కలికోటపల్లి వాగు, మొగుళ్లపల్లి వాగుల నుంచి ఇసుకను తరలిస్తున్న 3 డ్రైవర్ల వద్ద రవాణా అనుమతి పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు లేకపోవడంతో వారిపై కేసులు నమోదు చేసి, ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే రహదారులపై వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే విధంగా ధాన్యం కుప్పలు లేదా ఇతర వస్తువులను ఉంచరాదని, ప్రమాదాలకు గురయ్యే విధంగా రహదారులపై ధాన్యం కుప్పలను పోస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేయవద్దని, అక్రమ ఇసుక రవాణాను పెంచి పోషిస్తున్న ఇసుక మాఫియాపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు రహదారి నియమాలు పాటిస్తూ..చట్ట విరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండి పోలీసులకు సహకరించాలని ఎస్ఐ ముప్పు సురేష్ ప్రజలకు సూచించారు.



జేజే చట్టం ప్రకారం వరుస నియామకానికి అవకాశం ఉందా?

- సీడబ్ల్యూసీ సభ్యుల పదవీకాలంపై చర్చ.. తెలంగాణ నిబంధనలపై స్పష్టత ఏది?

(హైదరాబాద్, జోర్దార్ ప్రతినిధి)జువెనైల్ జస్టిస్ (బాలల సంరక్షణ, రక్షణ) చట్టం--2015 ప్రకారం బాలల సంక్షేమ కమిటీ (సీడబ్ల్యూసీ) సభ్యుల నియామకం, పదవీకాలం, పునర్నియామకానికి సంబంధించిన నిబంధనలపై చర్చ జరుగుతోంది. మూడు సంవత్సరాల పదవీకాలం పూర్తయిన సభ్యులు తిరిగి నియామకం పొందవచ్చా? వరుసగా రెండోసారి అవకాశం ఉంటుందా? మధ్యలో విరామం తప్పనిసరా? అనే అంశాలపై స్పష్టత అవసరమవుతోంది.

పదవీకాలం.. పునర్నియామకంపై ప్రశ్నలు

జువెనైల్ జస్టిస్ చట్టంలోని సెక్షన్ 27(3), సంబంధిత నియమ నిబంధనల ప్రకారం సీడబ్ల్యూసీ సభ్యుల పదవీకాలం, పునర్నియామక అర్హతను పరిశీలించాల్సి ఉంటుంది. అయితే, వరుస నియామకంపై అంక్షలు ఉన్నాయా? పదవీకాలం ముగిసిన తర్వాత ఎంత విరామం ఉండాలి? గరిష్ఠంగా ఎన్ని పర్యాయాలు సభ్యులుగా కొనసాగవచ్చు? అనే అంశాలపై తెలంగాణలో ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనలను ఆధారంగా చేసుకుని నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

ఇతర రాష్ట్రాల నిబంధనలు తెలంగాణకు వర్తిస్తాయా?

జమ్మూ కాశ్మీర్‌లో గతంలో అమల్లో ఉన్న జువెనైల్ జస్టిస్ నిబంధనలకు సంబంధించి పునర్నియామకంపై వివాదాలు, న్యాయపరమైన అంశాలు తెరపైకి వచ్చినట్లు సమాచారం. అయితే, ఇతర రాష్ట్రాల్లో అమల్లో ఉన్న పాత నిబంధనలను తెలంగాణకు యథాతథంగా వర్తింపజేయలేం. రాష్ట్రానికి వర్తించే చట్టాలు, నియమాలు, ప్రభుత్వ ఉత్తర్వులు, న్యాయస్థానాల ఆదేశాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది.

నియామకాలు ఆలస్యమైతే ప్రస్తుత సభ్యుల పరిస్థితి ఏమిటి?

కొత్త సభ్యుల ఎంపిక ఆలస్యమైన సందర్భాల్లో ప్రస్తుత సభ్యులు కొనసాగేందుకు అవకాశం ఉందా? అలా కొనసాగితే ఆ కాలాన్ని కొత్త పదవీకాలంగా పరిగణిస్తారా? అనే అంశాలు కూడా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. దీనిపై సంబంధిత న్యాయస్థానాల ఆదేశాలు, వర్తించే నిబంధనలను పరిశీలించాల్సి ఉంటుంది.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీత అంతం - మా పంతం

మోలినెక్స్‌కు భారీ ధర! ఎవరు ఎంతకు అమ్ముడయ్యారంటే?



కోచిలో జరిగిన మహిళల ప్రీమియర్ లీగ్ (2027 మినీ వేలంలో తొలి రౌండ్లలో పలు కీలక కొనుగోళ్లు జరిగాయి. ముఖ్యంగా యూపీ వారియర్జ్ (భారీ కొనుగోలుతో అందరి దృష్టిని ఆకర్షించింది. ఆస్ట్రేలియా కెప్టెన్, ఎడమచేతి వాటం స్పిన్నర్ సోఫీ మోలినెక్స్ ను రూ. 1.10 కోట్లకు సొంతం చేసుకుంది. ఆమె కోసం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (కూడా పోటీ పడింది.వేలానికి ముందు యూపీ వారియర్జ్ వద్ద రూ. 3.75 కోట్ల భారీ పర్స్ ఉంది. జట్టులో ఎనిమిది స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో అనుభవజ్ఞురాలైన మోలినెక్స్‌ను దక్కించుకోవడం జట్టుకు కీలక కొనుగోలుగా మారింది. మోలినెక్స్ రూపంలో అంతర్జాతీయ స్థాయి స్పిన్నర్‌ను జట్టులోకి తీసుకొచ్చింది.ఇక భారత బ్యాటర్ కిరణ్ నగ్వారే కూడా భారీ ధర దక్కించుకుంది. ఆమె కోసం ఢిల్లీ క్యాపిటల్స్ , ముంబై ఇండియన్స్ మధ్య పోటీ జరిగింది. చివరకు ఢిల్లీ రూ.75 లక్షలకు నగ్వారేను సొంతం చేసుకుంది.గుజరాత్ జెయింట్స్ కూడా రెండు కీలక కొనుగోళ్లు చేసింది. వికెట్ కీపర్-బ్యాటర్ జీ. కామలిని (ను రూ.40 లక్షలకు కొనుగోలు చేసింది. ఐర్లాండ్ ఆల్‌రౌండర్ ఓర్లా ప్రెండర్‌గాస్ట్)కు రూ.30 లక్షలు చెల్లించింది.యూపీ వారియర్జ్ మరోసారి చురుకుగా వ్యవహరించింది. భారత స్పిన్నర్ స్నేహ్ రాణా ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ గ్రేస్ హారిస్ లను చెరో రూ.30 లక్షలకు దక్కించుకుంది. తర్వాత సుష్మా వర్మ ను కూడా రూ.30 లక్షలకు కొనుగోలు చేసింది.కోచిలో జరిగిన ఈ వేలంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబై ఇండియన్స్ (వీబఎఖిఅ ×అఒఖిఅం), ఢిల్లీ క్యాపిటల్స్, యూపీ వారియర్జ్, గుజరాత్ జెయింట్స్ పాల్గొన్నాయి. వేలానికి ముందు మొత్తం 27 స్థానాలు ఖాళీగా ఉన్నాయి. సుమారు 150 మంది ఆటగాళ్లు వేలం జాబితాలో ఉన్నట్లు నివేదిక పేర్కొంది.మొత్తంగా తొలి రౌండ్‌లో యూపీ వారియర్జ్ వ్యూహం ప్రత్యేకంగా నిలిచింది. మోలినెక్స్‌తో పాటు స్నేహ్ రాణా, గ్రేస్ హారిస్, సుష్మా వర్మలను దక్కించుకుంది. మరోవైపు ఢిల్లీ క్యాపిటల్స్ కిరణ్ నగ్వారేను సొంతం చేసుకుంది.అంతర్జాతీయ అనుభవం ఉన్న ఆటగాళ్లకు కూడా ప్రతిసారి భారీ డిమాండ్ ఉండదని ఈ వేలం మరోసారి చూపించింది. అందుబాటులో ఉన్న పర్స్, జట్టులో ఖాళీలు, అవసరాలకు అనుగుణంగా ఫ్రాంచైజీలు తమ

ఫ్లిప్‌కార్ట్ దీపావళి సేల్.. ఐఫోన్ 17, శాంసంగ్ గా25 ఫోన్‌లపై భారీ తగ్గింపు!



దీపావళి పండుగ సందర్భంగా ఈ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్ 'ఫ్లిప్‌కార్ట్ బిగ్ బ్యాంగ్ దీపావళి సేల్ 2026' పేరుతో ఒక కొత్త సేల్‌ను ప్రకటించింది. దీని ప్రకారం, 2026 అక్టోబర్ 28 నుండి ఐఫోన్ 17, శాంసంగ్, వివో, ఒప్పో, పోకో, రియల్‌మీ, మోటరోలా వంటి కంపెనీల స్మార్ట్‌ఫోన్‌లను తగ్గింపు ధరలకు కొనుగోలు చేయవచ్చు.
ఫ్లిప్‌కార్ట్ దీపావళి సేల్:ఈ సేల్ కోసం ఫ్లిప్‌కార్ట్ ఒక ప్రత్యేక వెబ్‌సైట్‌ను కూడా ప్రారంభించింది. స్మార్ట్‌ఫోన్‌లు మాత్రమే కాకుండా, ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్ టీవీలు, వాషింగ్ మెషీన్లు, రిఫ్రిజిరేటర్లు, స్మార్ట్‌వాచ్‌లు, ఇతర వస్తువులు కూడా అమ్మకానికి అందుబాటులో ఉంటాయి. ముఖ్యంగా, ఎస్‌బిఐ క్రెడిట్, డెబిట్ కార్డుల ద్వారా కొనుగోలు చేసిన వస్తువులపై 10 శాతం వరకు తక్షణ తగ్గింపు లభిస్తుంది. ఈ ఆఫర్ కార్డు ద్వారా చేసే ఈఎంఐ లావాదేవీలకు కూడా వర్తిస్తుంది. అదనంగా రూ. 2 లక్షల వరకు రుణ సౌకర్యం మరియు వడ్డీ లేని ఈఎంఐ సౌకర్యం అందించబడుతుంది. ఫ్లిప్‌కార్ట్ పే లేటర్ సేవను ఉపయోగించే వారికి రూ. 1,000 అదనపు తగ్గింపు లభిస్తుంది.టిక్‌టాక్ డీల్స్ పేరుతో ప్రతి గంటకు కొత్త ఆఫర్‌లు ప్రవేశపెట్టబడతాయి. దీనికి అదనంగా రోజులోని నిర్దిష్ట సమయాల్లో ప్రత్యేక ఆఫర్‌లు అందుతాయి. దీని ప్రకారం పండుగ హాట్ ఐటమ్స్ అమ్మకాలు సాయంత్రం 5 నుండి 7 గంటల వరకు, ప్రైస్ క్రాష్ ఐటమ్స్ సాయంత్రం 7 నుండి 8 గంటల వరకు, బిగ్ బ్యాంగ్ అవర్స్ సాయంత్రం 7 నుండి 9 గంటల వరకు, ఫైర్‌క్రాకర్ డీల్స్' రాత్రి 8 నుండి 10 గంటల వరకు ప్రారంభమవుతాయి.తగ్గింపు ధరలో స్మార్ట్‌ఫోన్‌లు అందుబాటులో..ఈ సేల్‌లో భాగంగా ఐఫోన్ 17, శాంసంగ్ గెలాక్సీ గా25 ఖీజు, మోటరోలా ఎడ్జ్ 70 ప్రో, నథింగ్ ఫోన్ వంటి ఫ్లాగ్‌షిప్ మోడళ్లతో పాటు, ఒప్పో ఖ14ఱ 5+, వివో ం5 లైట్, పోకో శ8 పవర్, రియల్‌మీ గా4 పవర్ 5+, మోటో +37 పవర్, బోల్డ్ ఏస్, ూఅం నోవా 2 పవర్ 5+, ూఅం నోవా 2 నియో, నవీన వైబ్ 2 5+ వంటి మిడ్-రేంజ్, బడ్జెట్ మోడళ్లను కూడా అందిస్తున్నట్లు ఫ్లిప్‌కార్ట్ ధృవీకరించింది. ఈ ఫోన్‌లు తగ్గింపు ధరలకు లభిస్తాయని ప్రకటించింది.ల్యాప్‌టాప్‌లపై కూడా ప్రత్యేక ఆఫర్లు ప్రకటించబడ్డాయి. దీని ప్రకారం, ూ 15 ల్యాప్‌టాప్ మరియు నిశాంసంగ్ గెలాక్సీ బుక్ 4 సిరీస్‌పై డిస్కౌంట్లు అందించబడతాయి. వీటి డిస్కౌంట్ల వివరాలు సేల్ ప్రారంభమైనప్పుడు ప్రకటిస్తారు. కొనుగోలు చేసే ముందు తెలుసుకోవాల్సిన విషయాలు:బ్యాంకు ఆఫర్లు, పాత ఫోన్‌లను మార్చుకోవడానికి ఇచ్చే ఎక్స్ఛేంజ్ బోనస్‌లు, డైరెక్ట్ డిస్కౌంట్‌లను కలపడం ద్వారా మీరు మరింత ఆదా చేసుకోవచ్చు. అయితే, ప్రతి ఉత్పత్తి తుది ధర దాప్రకటించింది. ల్యాప్‌టాఎ ్‌లపై కూడా ప్రత్యేక ఆఫర్లు ప్రకటించబడ్డాయి. దీని ప్రకారం, ూ 15 ల్యాప్‌టాప్ మరియు ని మోడల్, రకం, బ్యాంకు ఆఫర్, ఎక్స్ఛేంజ్ నిబంధనలపై ఆధారపడి ఉంటుంది. అందువల్ల, ఆర్డర్ ఇచ్చే ముందు ఆఫర్‌లు మరియు నిబంధనలను జాగ్రత్తగా తనిఖీ చేయడం మంచిది.

ఆ నలుగురు సీనియర్ ఆటగాళ్లకు బీసీసీఐ షాక్..



న్యూజిలాండ్ పర్యటన కోసం బీసీసీఐ వన్డే, టెస్టు జట్లను ప్రకటించింది. టీ20 జట్టును అంతకుముందే వెల్లడించింది. ఈ ఎంపికల్లో కొందరు సీనియర్ ఆటగాళ్లకు వన్డే జట్టులో చోటు దక్కకపోవడం చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా మహమ్మద్ షమీ, రవీంద్ర జడేజా, యుజ్వేంద్ర చాహల్, భువనేశ్వర్ కుమార్ విషయంలో అభిమానులు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. వచ్చే ఏడాది జరగనున్న 2027 వన్డే ప్రపంచకప్‌కు భారత జట్టును సిద్ధం చేసే క్రమంలో ఈ ఎంపికలు కీలకంగా మారవచ్చు. అయితే జట్టులో చోటు దక్కలేదని ఆటగాళ్ల కెరీర్ ముగిసిపోయిందని ఇప్పుడే చెప్పలేం. వారి ఫిట్‌నెస్, ప్రదర్శన, భవిష్యత్తులో జరిగే ఎంపికలపై అవకాశాలు ఆధారపడి ఉంటాయి.భారత జట్టు తరపున కీలక మ్యాచ్‌ల్లో అద్భుతంగా బౌలింగ్ చేసిన మహమ్మద్ షమీకి న్యూజిలాండ్ పర్యటన కోసం ప్రకటించిన వన్డే, టెస్టు జట్లలో చోటు దక్కలేదు. 2023 వన్డే ప్రపంచకప్‌లో షమీ అద్భుత ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షిం చాడు. ఆ టోర్నీలో కేవలం ఏడు మ్యాచ్‌ల్లోనే 24 వికెట్లు తీసి అత్యధిక వికెట్లు సాధించిన బౌలర్‌గా నిలిచాడు. తాజా ఎంపికలకు ముందు రంజీ ట్రోఫీ తొలి రౌండ్‌లో ఐదు వికెట్లు తీసినట్లు వచ్చిన నివేదికలు కూడా అతడి ఫామ్‌పై చర్చకు కారణమయ్యాయి. అయినప్పటికీ న్యూజిలాండ్ పర్యటనకు అతడిని ఎంపిక చేయలేదు. వయసు, ఫిట్‌నెస్, బౌలింగ్ సామర్థ్యం, భవిష్యత్తు ప్రణాళికలను దృష్టిలో ఉంచుకుని సెలెక్టర్లు నిర్ణయం తీసుకుని ఉండవచ్చు. అయితే షమీ 2027 ప్రపంచకప్ ప్రణాళికల్లో లేడని బీసీసీఐ అధికారికంగా ప్రకటించలేదు.టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాకు న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌లో అవకాశం దక్కలేదు. దీంతో అతడి వన్డే భవిష్యత్తుపై చర్చ మొదలైంది. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్.. మూడు విభాగాల్లోనూ జట్టుకు ఉపయోగపడే ఆటగాడిగా జడేజాకు గుర్తింపు ఉంది. అయినా తాజా వన్డే ఎంపికల్లో అక్షర్ పటేల్, నమన ధీర్ వంటి ఆటగాళ్లకు చోటు కల్పించారు. అయితే జడేజాను పూర్తిగా పక్కన పెట్టారని భావించడం సరికాదు. బీసీసీఐ ప్రకటించిన టెస్టు జట్టులో అతడికి స్థానం లభించింది. అంటే ప్రస్తుతం వన్డే ప్రణాళికల్లో అతడికి అవకాశం ఇవ్వకపోయినా, టెస్టు ఫార్మాట్‌లో మాత్రం జట్టు ప్రణాళికల్లో కొనసాగుతున్నాడు. 2027 ప్రపంచకప్‌కు ముందు జరిగే మ్యాచ్‌ల్లో ఆటగాళ్ల ప్రదర్శనను బట్టి పరిస్థితులు మారే అవకాశం ఉంది.
భారత స్పిన్ బౌలర్ యుజ్వేంద్ర చాహల్ కూడా న్యూజిలాండ్ పర్యటన కోసం ప్రకటించిన జట్లలో చోటు దక్కించుకోలేదు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో చాహల్ తన లెగ్ స్పిన్‌తో ఎన్నోసార్లు ప్రత్యర్థి బ్యాటర్లను ఇబ్బంది పెట్టాడు. మధ్య ఓవర్లలో వికెట్లు తీసే సామర్థ్యం అతడి ప్రత్యేకత. అయితే ఇప్పుడు జట్టులో స్పిన్ బౌలింగ్‌కు పోటీ పెరిగింది. కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, ఇతర స్పిన్నర్లు సెలెక్టర్ల పరిశీలనలో ఉన్నారు. చాహల్ ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌కు వీడ్కోలు పలికినట్లు వచ్చిన వార్తల నేపథ్యంలో అతడి అంతర్జాతీయ భవిష్యత్తుపై మరింత చర్చ జరుగుతోంది. అయినా ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌కు దూరమవడం అంటే వన్డేలు, టీ20లకు కూడా వీడ్కోలు పలికినట్లుకాదు. చాహల్ మళ్లీ జట్టులోకి రావాలంటే పరిమిత ఓవర్ల క్రికెట్‌లో తన ఫామ్‌ను నిరూపించుకోవాల్సి ఉంటుంది.టీ20ల్లో అవకాశం రావడం సానుకూల పరిణామమే అయినా, వన్డేల్లో చోటు దక్కాలంటే ఆ ఫార్మాట్‌కు అవసరమైన ప్రదర్శనతో సెలెక్టర్లను ఆకట్టుకోవాలి.

6 ఓవర్లు.. 6గురు ఆటగాళ్లు.. పాక్‌తో పోరుకు సిద్ధమైన భారత్..

క్రికెట్ అభిమానులకు మరో ప్రత్యేకమైన టోర్నీ సందడి చేయబోతోంది. హాంకాంగ్ సిక్సెస్ 2026 (2026) అక్టోబర్ 30 నుంచి నవంబర్ 1 వరకు జరగనుంది. వేగవంతమైన ఆరు ఓవర్ల ఫార్మాట్ ఈ టోర్నీకి ప్రధాన ఆకర్షణ. భారత్ జట్టులో ఐపీఎల్ అనుభవం ఉన్న పలువురు ఆటగాళ్లు బరిలోకి దిగనున్నారు. మనిషివా.. రోబోవా.. అభిషేక్ క్యాచ్ కోసం గాల్లోకి అలా9 ఫోర్లు, 11 సిక్స్‌లు.. 38 బంతుల్లో అభిషేక్ కోహ్లీ, రోహిత్ రికార్డులు బద్దలు కొట్టిన కాటేరమ్మ కొడుకు.. లిస్ట్‌లో తొలి ప్లేయర్‌గా నయా హిస్టరీ..!
హాంకాంగ్ సిక్సెస్ 2026 రూల్స్..
-- ఒక్కో జట్టులో ఆరుగురు ఆటగాళ్లు ఉంటారు.-- ఒక్కో ఇన్నింగ్స్ గరిష్ఠంగా 6 ఓవర్లు.-- వికెట్ కీపర్ మినహా మిగతా ప్రతి ఫీల్డర్ ఒక్కో ఓవర్ బౌలింగ్ చేయాలి.-- ఐదు వికెట్లు పడితే చివరి బ్యాటర్ కొనసాగుతాడు. ఐదో బ్యాటర్ రన్నర్‌గా ఉంటాడు.-- 50 పరుగులు చేసిన బ్యాటర్ రిటైర్ కావాలి. మిగతా బ్యాటర్లు ఔట్ లేదా రిటైర్ అయిన తర్వాత తిరిగి బ్యాటింగ్ చేయవచ్చు.
-- ఒక్క మ్యాచ్‌ను 45 నిమిషాల్లో పూర్తి చేయాలి.టోర్నీ ఫార్మాట్..12 జట్లను నాలుగు పూల్స్‌గా విభజించారు. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, హాంకాంగ్ చైనాపూల్ దీ: శ్రీలంక, బంగ్లాదేశ్, స్కాట్లాండ్‌పూల్ జ: భారత్, పాకిస్థాన్, యూఏఈపూల్ ణ: దక్షిణాఫ్రికా, అఫ్గానిస్థాన్, ఒమన్‌ప్రతి పూల్‌లో రౌండ్ రాబిన్ పద్ధతిలో మ్యాచ్‌లు జరుగుతాయి. ప్రతి పూల్‌లో అగ్రస్థానంలో నిలిచే రెండు జట్లు కప్ ఖెఖ్రోలియా ఉన్నారు.భారత్ తొలి మ్యాచ్ అక్టోబర్ 30న పాకిస్థాన్‌తో ఉదయం 11:45 గంటలకు జరగనుంది. అక్టోబర్ 31న ఉదయం 8:05 గంటలకు యూఏఈతో భారత్ తలపడుతుంది.గత విజేతలు..
హాంకాంగ్ సిక్సెస్ చరిత్రలో పాకిస్థాన్, ఇంగ ్లండ్, దక్షిణాఫ్రికా విజయాల్లో ముందున్నాయి. భారత్ 2005లో టైటిల్ గెలిచింది. 2024లో శ్రీలంక విజేతగా నిలవగా, 2025లో పాకిస్థాన్ ఛాంపియన్‌గా నిలిచింది.

దలాల్ స్ట్రీట్‌లో జియో సునామీ.. 21శాతం ప్రీమియంతో గ్రాండ్ ఎంట్రీ! ఒక్కో షేరుపై లాభం తెలిస్తే..




భారతీయ స్టాక్ మార్కెట్లో ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న జియో ప్లాట్‌ఫార్మ్స్ ఐపీఓ లిస్టింగ్ అత్యంత అట్టహాసంగా జరిగింది. ముఖేష్ అంబానీ నేతృత్వంలోని డిజిటల్ అండ్ టెలికాం దిగ్గజం జియో షేర్లు బుధవారం నాటి ట్రేడింగ్‌లో మదుపరుల అంచనాలను అందుకుంటూ దాదాపు 21 శాతానికి పైగా ప్రీమియంతో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ లలో గ్రాండ్‌గా లిస్ట్ అయ్యాయి.ఆకట్టుకున్న లిస్టింగ్ ధరఐపీఓలో జియో షేరు తుది ధరను రూ. 1,119 గా నిర్ణయించగా, ఎక్స్ఛేంజ్‌లలో రూ. 1,357 ప్రారంభ ధర వద్ద షేర్లు ట్రేడింగ్‌ను ప్రారంభించాయి. అంటే ఒక్కో షేరుపై ఇన్వెస్టర్లకు రూ. 238 కి పైగా లిస్టింగ్ లాభం లభించింది. ఇష్యూ పరిమాణం రూ. 30,213 కోట్లు ఉన్నప్పటికీ, మార్కెట్లో లభించిన ఈ తరహా దృఢమైన ప్రీమియం ఇన్వెస్టర్ల బలమైన విశ్వాసానికి నిదర్శనమని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. లిస్టింగ్ అనంతరం ఈ కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ మరింత పెరిగి దేశంలోనే అతిపెద్ద కంపెనీల సరసన నిలిచింది.విశ్లేషకుల అభిప్రాయం: దీర్ఘకాలిక సంపద సృష్టి!జియో ప్లాట్‌ఫార్మ్స్ లిస్టింగ్ గెయిన్స్‌పై మార్కెట్ అనలిస్టులు, ప్రముఖ బ్రోకరేజ్ సంస్థలు అత్యంతమొత్తానికి, జియో ప్లాట్‌ఫార్మ్స్ లిస్టింగ్ భారతీయ ప్రాథమిక మార్కెట్ చరిత్రలో మరొక సఫలీకృత అధ్యాయంగా నిలిచింది. డిజిటల్ విప్లవంలో భాగస్వామ్యం కావాలనుకునే నిరంతర పెట్టుబడిదారులకు జియో ఒక మజబూతైన వేదికగా కొనసాగుతుందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. సానుకూల దృక్పథాన్ని వ్యక్తం చేస్తున్నాయి. షార్ట్ టర్మ్ ట్రేడర్లు లిస్టింగ్ ద్వారా వచ్చిన లాభాలను కొంతమేర స్వీకరించవచ్చని, కానీ దీర్ఘకాలిక ఇన్వెస్టర్లు మాత్రం ఈ షేరును పోర్ట్‌ఫోలియోలో కొనసాగించవచ్చని సూచిస్తున్నారు. దేశవ్యాప్తం గా 5+ సేవలు వేగంగా విస్తరించడం, కస్టమర్ యావరేజ్ రెవెన్యూ పెరగడం, జియో ఎయి ర్‌ఫైబర్ తో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , క్లౌడ్ సేవల వంటి డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌లు కంపెనీ ఆదాయానికి ప్రధాన చోదకాలుగా మారనున్నా యి.మొత్తానికి, జియో ప్లాట్‌ఫార్మ్స్ లిస్టింగ్ భారతీయ ప్రాథమిక మార్కెట్ చరిత్రలో మరొక సఫలీకృత అధ్యాయంగా నిలిచింది. డిజిటల్ విప్లవంలో భాగస్వామ్యం కావాల నుకునే నిరంతర పెట్టుబడిదారులకు జియో ఒక

బ్యాంక్ ఖాతాను వాడకుంటే..మీ డబ్బు ఏమవుతుంది?



ఏదైనా బ్యాంకులో సేవింగ్స్ అకౌంట్ తెరిచారా? ఉద్యోగ రీత్యా కంపెనీ మారడం, మరో బ్యాంకులో ఖాతా ప్రారంభించడం లేదా ఇతర కారణాలతో పాత ఖాతాను ఉపయోగించడం మానేశారా? అయితే ఈ విషయం తప్పక తెలుసుకోవాలి. రెండేళ్లకు పైగా లావాదేవీలు జరగని సేవింగ్స్ లేదా కరెంట్ ఖాతాను బ్యాంకులు ఇన్‌ఆపరేటివ్ ఖాతాగా పరిగణిస్తాయి. అయితే, అలా మారినంత మాత్రాన ఖాతాలోని డబ్బు పోయినట్లు కాదు. ఖాతాను తిరిగి యాక్టివేట్ చేసుకోవడానికి, పదేళ్లుగా క్లెయిమ్ చేయని డిపాజిట్లను తిరిగి పొందడానికి కూడా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (=దీ×) నిబంధనలు ఉన్నాయి.ఆర్‌బీఐ మార్గదర్శకాల ప్రకారం, సేవింగ్స్ లేదా కరెంట్ ఖాతాలో రెండేళ్లకు మించి కస్టమర్ లావాదేవీలు జరగకపోతే దాన్ని ఇన్‌ఆపరేటివ్ ఖాతాగా పరిగణిస్తారు. కస్టమర్ స్వయంగా చేసిన లావాదేవీలతో పాటు, ఆయన తరఫున మూడో వ్యక్తి చేసిన లావాదేవీలు కూడా ఇందులోకి వస్తాయి. అయితే, బ్యాంకు జమ చేసే వడ్డీ లేదా బ్యాంకు విధించే సర్వీస్ ఛార్జీలను సాధారణంగా కస్టమర్ జరిపిన లావాదేవీలుగా పరిగణించరు. కాబట్టి ఖాతాలో వడ్డీ జమ అవుతోందని మాత్రమే ఖాతా యాక్టివ్‌గా ఉంటుందని భావించకూడదు. ఖాతాను తిరిగి యాక్టివేట్ చేసుకోవడం ఎలా?మీ పాత బ్యాంకు ఖాతాను తిరిగి ఉపయోగించుకోవాలనుకుంటే సంబంధిత బ్యాంకును సంప్ర దించాలి. అవసరమైన వవరాలను అప్‌డేట్ చేసి, ఖాతాను యాక్టివేట్ చేయాలని దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఆర్‌బీఐ సూచనల ప్రకారం, ఇన్‌ఆపరేటివ్ ఖాతాల యాక్టివేషన్ కోసం ఖీజ అప్‌డేట్ సదుపాయాన్ని బ్యాంకులు హోమ్ బ్రాంచ్‌తో పాటు ఇతర బ్రాంచ్‌లలోనూ అందుబాటులో ఉంచాలి. సదుపాయం ఉన్నచోట వీడియో కస్టమర్ ఐడెంటిఫికేషన్ ప్రాసెస్ (ఎ-జఒూ) ద్వారా కూడా ఖీజ అప్‌డేట్ చేసుకునే అవకాశం ఉంటుంది.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం



పింపుల్స్ రాకుండా ఉండేందుకు ఉదయాన్నే ముఖానికి ఉమ్మి రాస్తా.

వెండితెరపై ఎప్పుడూ మెరిసిపోయే

హిందీలో అగ్ర హీరోలతో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ప్రస్తుతం హిందీలో వరుస సినిమాలు చేస్తూ బిజీగా ఉంటుంది ఈ ముద్దుగుమ్మ. అయితే నటీనటులకూ మొటిమలు వస్తాయని, తమకు కూడా ఇలాంటి సమస్యలు సాధారణమేనని ఆమె ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పంచుకున్నారు. అయితే, ఎంతో మంది సెలబ్రిటీలు ఖరీదైన క్రీములు, ప్రొడక్ట్స్ వాడతారని అందరూ భావిస్తారు. కానీ, తమన్నా తన మొటిమలను తగ్గించుకోవడానికి చెప్పిన ఒక విచిత్రమైన , ఆశ్చర్యకరమైన బ్యూటీ టిప్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. మొటిమలు తగ్గించడానికి తాను ఏ ఉపాయం వాడతారని అడిగినప్పుడు, తమన్నా ఎవరూ ఊహించని విధంగా "ఉపశమనం కోసం ఉమ్మి వాడతాను" అని బదులిచ్చారు. మొదట్లో దీన్ని విన్న హోస్ట్, ఆడియన్స్ ఆశ్చర్యపోయినా, ఆమె మాత్రం తన అనుభవాన్ని ధైర్యంగా పంచుకున్నారు.ఉదయాన్నే నిద్రలేచిన వెంటనే బ్రష్ చేయకముందు నోట్లో ఉండే లాలాజలాన్ని నేరుగా మొటిమలపై రాసుకుంటానని ఆమె తెలిపారు. రాత్రి అంతా నిద్రపోయాక నోటిలో ఉండే సహజసిద్ధమైన యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఆ మొటిమలను త్వరగా ఎండిపోయేలా చేసి మాయం చేస్తాయని ఆమె పేర్కొన్నారు. అయితే, సెలబ్రిటీలు చెప్పే ఇలాంటి విచిత్రమైన హ్యాక్స్ అందరికీ పర్తిస్తాయా అంటే డెర్మటాలజిస్టులు మాత్రం భిన్నమైన అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వైద్యపరంగా చూస్తే లాలాజలంలో కొన్ని ఎంజైమ్‌లు ఉన్నప్పటికీ, ఇది అందరి చర్మానికి సురక్షితం కాదని, కొన్నిసార్లు చర్మంపై బ్యాక్టీరియా పెరిగి ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఏదేమైనప్పటికీ, తమన్నా చెప్పిన ఈ విచిత్రమైన బ్యూటీ హ్యాక్ మాత్రం ప్రస్తుతం నెట్టింట నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటూ ట్రెండింగ్‌లో నిలిచింది.ముంబైకి చెందిన చర్మవ్యాధి నిపుణురాలు డాక్టర్ మీనల్ ఖరే మాట్లాడుతూ, ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా వాపును తగ్గించడానికి, అధిక నూనెను సమతుల్యం చేయడానికి గాయం మానడాన్ని వేగవంతం చేయడానికి




గేమ్ ఛేంజర్'కు నేను రాసిన అసలు స్టోరీ ఇదే..

'పెద్ది' సినిమాకు ముందు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన సినిమా 'గేమ్ ఛేంజర్'. గతేడాది సంక్రాంతి కానుకగా భారీ అంచనాలతో రిలీజైన ఈ మెగా మూవీ అంచనాలను అందుకోలేకపోయింది. ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాలను తెరకెక్కించి క్రియేటివ్ డైరెక్టర్ గా గుర్తింపు పొందిన శంకర్ ఈ గేమ్ ఛేంజర్ సినిమాను తెరకెక్కించడం విశేషం. కాగా ఈ సినిమాకు ప్రముఖ తమిళ దర్శకుడు కార్తీక్ సుబ్బరాజు కథ అందించడం గమనార్హం. అయితే తాజాగా ఒక ఇంటర్వ్యూకు హాజరైన ఈ ట్యాలెంటెడ్ డైరెక్టర్ గేమ్ ఛేంజర్ స్టోరీ గురించి సంచలన విషయాలు బయట పెట్టారు. 'నేను 'గేమ్ ఛేంజర్' సినిమా కోసం కథ రాశాను. శంకర్‌కు ఆ కథ నచ్చి, ఆ సినిమాకు స్క్రీన్‌ప్లే కూడా రాయమని నన్ను అడిగారు. కానీ ఆ సమయంలో నేను 'మహాన్' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉండటంతో స్క్రీన్‌ప్లే రాయలేకపోయాను. జస్ట్ స్టోరీ మాత్రమే అందించాను. నేను ఇచ్చిన కథ ఒక ఐఏఎస్ ఆఫీసర్ చుట్టూ తిరుగుతుంది. ఒక అధికారిగా వ్యవస్థలో మార్పు తీసుకురావడానికి అతను ఎలా ప్రయత్నించాడనేదే ఇందులో ప్రధానాంశం. వాస్తవికతకు దగ్గరగా ఉండేలా ఈ కథను రాశాను'."హిందీలో వచ్చిన రాజ్ కుమార్ ర్ణ 'న్యూటన్' సినిమా మీకు గుర్తుండే ఉంటుంది. అందులో ఒక ఎన్నికల అధికారి ఓ మారుమూల గ్రామానికి వెళ్తాడు. నా కథ కూడా అలాంటి రియాలిటీ స్పేస్ లోనే ఉంటుంది. అయితే యాక్షన్ పార్ట్ కొంచెం ఎక్కువగా ఉంటుంది. ఈ కథలో గ్యాంగ్‌స్టర్ ఎలిమెంట్ కూడా ఉంది. అయితే, రామ్ చరణ్ లాంటి పెద్ద స్టార్ హీరో, శంకర్ లాంటి లెజెండరీ దర్శకుడు, భారీ బడ్జెట్‌తో సినిమా చేస్తున్నప్పుడు కథ స్వరూపం పూర్తిగా మారిపోయిందని నేను భావిస్తున్నాను. 'గేమ్ ఛేంజర్' సినిమా చూసినప్పుడు కథ మొత్తం మరో రూపంలోకి మారినట్లు నాకు అనిపించింది. అయినప్పటికీ, శంకర్ లాంటి దిగ్గజ

మెగా డాటర్ నిహారిక కొత్త సినిమా.



టైటిల్ చాలా కొత్తగా ఉందిగా.. హీరో ఎవరంటే?నిహారిక కొణిదెల పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్, మాక్సిమం సిటీ స్టూడియోస్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న నూతన చిత్రం 'పాకెట్ రాకెట్స్'. ఈ సినిమాకు రుద్ర అత్రి దర్శకత్వం వహించనున్నారు. యూత్ ఫుల్ ఎంటర్టైనర్‌గా రానున్న ఈ మూవీలో త్రినాథ్ వర్మ (కమిటీ కుర్రోళ్ళు ఫేమ్) , నిర్మల్ (డెబ్యూ) హీరోలుగా... శ్రియా కొంతం (శుభం ఫేమ్) హీరోయిన్‌గా నటిస్తున్నారు. జేడీ చక్రవర్తి ముఖ్యపాత్రలో కనిపించనున్నారు. గ్యాబ్లింగ్ చుట్టూ తిరిగే ఈ సినిమాకు సంబంధించిన టైటిల్‌ని, కాన్సెప్ట్ పోస్టర్‌ని బుధవారం నాడు రివీల్ చేశారు. విదేశాల్లో చదువుకోవాలని అనుకునే ఓ కుర్రాడు, ఆ కలను సాకారం చేసుకునేందుకు గ్యాబ్లింగ్‌లోకి దిగడం, ఆ తర్వాత ఆ కుర్రాడి జీవితంలో ఎదురైన పరిస్థితుల్ని 'పాకెట్ రాకెట్స్'లో ఎంతో ఆసక్తికరంగా చూపించబోతోన్నారు. ఈ సినిమా షూటింగ్ పూర్తి అయ్యింది. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు మొదలయ్యాయి. త్వరలో టీజర్, రిలీజ్ డేట్ అనౌన్స్ చేయనున్నారు.ఈ చిత్రానికి ఎదురోలు రాజు కెమెరామెన్‌గా, అన్వల్ అలీ ఎడిటర్‌గా వర్క్ చేయనున్నారు. ఈ మూవీకి గ్యానీ సంగీతాన్ని అందించనున్నారు. త్వరలోనే ఈ సినిమాకి సంబంధించిన ఇతర వివరాల్ని ప్రకటించనున్నారు. ఈ సినిమాలో త్రినాథ్ వర్మ (కమిటీ కుర్రోళ్లు ఫేమ్), శ్రియా కొంతం (శుభం ఫేమ్), నిర్మల్ (డెబ్యూ హీరో), జేడీ చక్రవర్తి, శ్రీనివాస్ అవసరాల, శ్రీనివాస్ వడ్లమాని, కిరిటీ దామరాజు తదితరులు నటిస్తున్నారు.



ఎట్టకేలకు కోలీవుడ్ కల నెరవేర్చనున్న రజనీకాంత్..

ఆల్‌టైమ్ రికార్డ్ వసూళ్ల దిశగా 'జైలర్ 2' భారీ బడ్జెట్ సినిమాలు వెయ్యి కోట్ల మార్కును చేరుకోవడం ఇప్పుడు సర్వసాధారణమైపోయింది. పెద్ద స్టార్ నటుల కొన్ని యావరేజ్ సినిమాలు కూడా కేవలం నెల రోజుల్లోనే వెయ్యి కోట్లు వసూలు చేశాయి. అనేక బాలీవుడ్, తెలుగు సినిమాలు ఇప్పటికే వెయ్యి కోట్ల క్లబ్ లో చేరాయి. కేజీఎఫ్, కంతర వంటి కన్నడ చిత్రాలు కూడా వెయ్యి కోట్ల మార్కును దాటాయి. కానీ రజనీకాంత్ , కమల్ హాసన్, విజయ్, అజిత్, సూర్య వంటి స్టార్ నటులు ఉన్న తమిళ చిత్ర పరిశ్రమ మాత్రమే ఈ ఘనతను సాధించలేకపోయింది. బాక్సాఫీస్ వద్ద రూ. 1000 కోట్లు దాటిన ఒక్క తమిళ సినిమా కూడా లేదు. భారతదేశంలోని అతిపెద్ద చిత్ర పరిశ్రమలలో ఒకటి అయినప్పటికీ, ఆ ఇండస్ట్రీ నుంచి ఒక్క సినిమా కూడా 1000 కోట్లు సంపాదించలేకపోయింది. వెయ్యి కోట్లు సంపాదించే సినిమాను ఇవ్వాలన్నది తమిళ చిత్ర నటులు, దర్శకుల కల. ఇప్పుడు ఆ కలను నెరవేర్చే బాధ్యత సూపర్‌స్టార్ రజనీకాంత్ 'జైలర్ 2'పై ఉంది. 'జైలర్ 2' విడుదలై వారం రోజులు కాగా, ఇప్పటివరకు సుమారు రూ. 600 కోట్లకు పైగానే వసూలు చేసింది. తద్వారా ఒక వారంలో ఇంత భారీ మొత్తాన్ని వసూలు చేసిన మొదటి తమిళ చిత్రంగా రికార్డుల కెక్కింది. ఈ చిత్రం ఓటీటీకి రాకముందే, అంటే రాబోయే రెండు మూడు వారాల్లో మిగిలిన నాలుగు వందల కోట్లను సంపాదించే బలమైన అవకాశం ఉందని బాక్సాఫీస్ పండితులు విశ్లేషించారు. దీంతో, 'జైలర్ 2' 1000 కోట్లు వసూలు చేసిన తొలి తమిళ చిత్రంగా నిలిచే అవకాశం ఉంది.2023లో రిలీజైన జైలర్ సినిమాకు సీక్వెల్ గా జైలర్ 2 తెరకెక్కింది. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా సుమారు ?600--650 కోట్లు వసూలు చేసింది. దీని కారణంగా, రెండవ భాగంపై అంచనాలు ఆకాశాన్ని అంటాయి. అందుకు తగ్గట్టుగానే ఈ క్రేజీ సీక్వెల్ బాక్సాఫీస్ రికార్డులను బద్దలు కొట్టేస్తోంది. సన్ పిక్చర్స్ నిర్మించిన ఈ చిత్రం బడ్జెట్ సుమారు రూ. 300 కోట్ల వరకు ఉంటుందని అంచనా. ఎప్పటిలాగే రిటైర్డ్ జైలర్ ముత్తువేల్ పాండియన్ పాత్రలో రజనీకాంత్ యాక్షన్, స్టైల్, స్వాగ్ అభిమానులకు తెగ నచ్చేశాయి.



సుమ అంత ఎనర్జీగా ఉండటానికి అసలు రహస్యం ఇదే..

తెలుగు బుల్లితెరపై ఏళ్లుగా చెక్కుచెదరని ప్రజాదరణతో దూసుకుపోతున్న ప్రముఖ యాంకర్ సుమ కనకాల. రోజులో వరుస ఈవెంట్స్ చేస్తూ ఎంతో బిజీగా ఉండే సుమ ఎనర్జీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. గంటల తరబడి స్టేజ్ పైన నిలబడి అందరినీ నవ్విస్తూ, వినోదాన్ని అందించడం ఆమెకే చెల్లింది. అంతటి సుదీర్ఘమైన షూటింగ్ షెడ్యూల్స్ మధ్యలో కూడా సుమ ఏమాత్రం అలసిపోకుండా ఎప్పుడూ ఒకే రకమైన ఉత్సాహంతో ఎలా ఉండగలుగుతారనేది అభిమానుల్లో ఎప్పుడూ ఆసక్తికరమైన ప్రశ్నే. తాజాగా తన లైఫ్‌స్టైల్, డైట్ , ఎనర్జీ సీక్రెట్స్‌పై సుమ స్పందిస్తూ ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. తన ఎనర్జీ వెనుక ఎలఫైబర్ సమృద్ధిగా ఉండే ఆహారాన్నే ఎక్కువగా ఇష్టపడతానని పేర్కొన్నారు.సాధారణంగా, మహిళలు కుటుంబ సభ్యులందరికీ భోజనం పెట్టి, చివరకు తమ గురించి ఆలోచిస్తారని ఆమె పేర్కొన్నారు. ంటి పెద్ద రహస్యాలు లేవని, కేవలం సమయపాలన, ఇంట్లో వండుకునే ఆరోగ్యకరమైన ఆహారమే తన బలం అని సుమ తెలిపారు. రోజూ సరైన సమయానికి భోజనం చేయడం అత్యంత ముఖ్యమని ఆమె చెప్పారు. షూటింగ్‌లో ఎంత బిజీగా ఉన్నా మధ్యాహ్నం 1:00 గంట కాగానే కచ్చితంగా లంచ్ బాక్స్ తెరిచి తినేస్తానని వెల్లడించారు. తాను ఎల్లప్పుడూ ఇంట్లో తయారు చేసిన ఫైబర్ సమృద్ధిగా ఉండే ఆహారాన్నే ఎక్కువగా ఇష్టపడతానని పేర్కొన్నారు.సాధారణంగా, మహిళలు కుటుంబ సభ్యులందరికీ భోజనం పెట్టి, చివరకు తమ గురించి ఆలోచిస్తారని ఆమె పేర్కొన్నారు. అయితే, సుమ ఈ విధానాన్ని మార్చుకుని, ముందుగా తన ఆరోగ్యాన్ని, ఆహారాన్ని సమయానికి తీసుకునేందుకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. తాను ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం కూడా సంతోషంగా, ఆరోగ్యంగా ఉంటుందని ఆమె నమ్మకం.సమయానికి భోజనం చేయడం ప్రాముఖ్యతను సుమ గట్టిగా చెప్పారు. ప్రస్తుత తరం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ, ఉద్యోగ సమయాలు మారడం వల్ల చాలా మంది రాత్రుళ్లు ఆలస్యంగా, అంటే 10, 11 లేదా 12 గంటలకు భోజనం చేస్తున్నారని తెలిపారు. దీనివల్ల అసిడిటీ, ఇతర ఆరోగ్య సమస్యలు, కాలేయ సంబంధిత ఇబ్బందులు వస్తాయని హెచ్చరించారు. ఇది ప్రకృతి చక్రానికి విరుద్ధమని, దీర్ఘకాలంలో తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని ఆమె వివరించారు. సరైన సమయంలో, సరైన ఆహారం ఈ విధానాన్ని మార్చుకుని, ముందుగా తన ఆరోగ్యాన్ని, ఆహారాన్ని సమయానికి తీసుకునేందుకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. తాను ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం కూడా సంతోషంగా, ఆరోగ్యంగా ఉంటుందని ఆమె నమ్మకం.సమయానికి భోజనం చేయడం ప్రాముఖ్యతను సుమ గట్టిగా చెప్పారు. ప్రస్తుత తరం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ, ఉద్యోగ తీసుకోవడం ద్వారా అనేక అనారోగ్యాలను నివారించవచ్చని ఆమె సూచించారు.

హైకూ మనల్ని ఎగ్జైట్ చేసే సిన్సియర్ లవ్ స్టోరీ.



ఏగన్, కోర్ట్ ఫేమ్ శ్రీదేవి, ఫెమినా జార్జ్ హీరో హీరోయిన్లుగా విజన్ సినిమా హౌస్ బ్యానర్‌పై రూపొందుతోన్న రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'హైకూ'.యువరాజ్ చిన్నసామి రచన, దర్శకత్వంలో డా. డి. అరుళానందు, మాథ్యూ అరుళానందు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అక్టోబర్ 23న మూవీ రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన రిలీజ్ ప్రెస్‌మీట్‌కు ప్రముఖ రచయిత, నిర్మాత కోన వెంకట్, డైరెక్టర్ రామ్ జగదీశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీదేవి మాట్లాడుతూ.. "ఈ సినిమా నా హార్ట్ కి చాలా బాగా కనెక్ట్ అయింది. ఈ సినిమా కథ వినగానే బాగా నచ్చి వెంటనే ఓకే చేశా. లవ్ లో ఉన్నా, రిలేషన్ షిప్ లో ఉన్నా, మ్యారీడ్ కపుల్ అందరికీ ఈ సినిమా నచ్చుతుంది. లవ్ ఉన్న కాంప్లికేషన్స్ మొత్తం ఈ సినిమాలో చూస్తారు. ఏగన్ డౌన్ తో ఎర్త్. ఆయనతో కలిసి పని చేయడం హ్యాప్పీగా అనిపించింది. నన్ను చాలా కూల్ గా హ్యాండిల్ చేసిన డైరెక్టర్ గారికి చాలా థ్యాంక్స్. మా టీం మొత్తం కూడా ఎంతో సహకరిస్తూ పని చేశారు. ఇది నా ఫస్ట్ డెబ్యూ. మీరంతా అక్టోబర్ 23 న థియేటర్ లో ఎంజాయ్ చేయండి"" అన్నారు.హీరో ఏగన్ మాట్లాడుతూ.. "నేను ఇండస్ట్రీకి కొత్త. హైకూ సినిమా క్లోజ్ తో మై హార్ట్. బాగా కష్టపడి సినిమా చేశాము. ఈ సినిమాపై నేను చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాను. మ్యూజిక్ డైరెక్టర్ సిద్దు కుమార్

Printed, published &owned. By ravula rajesham printed at. JORDAR publication H.NO.2-5_146 . jammikunta.dist. karimnagar Telangana state 505122..editor.ravula rajesham, email. editor jordar@gmail.com. cellphone 7780185674 PRGi numberTG TEL/25/A5224